
APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 27-07-2025 | సంపుటి : 15 | సంచిక : 345 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



30న నిసార్ రాకెట్ ప్రయోగం 2 లో..



సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా 2 లో..



## పోలీసులు రేవంత్ కట్టుబానిసలు

- వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా
- మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం
- బిఆర్‌ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు


**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు.పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్‌కార్డు, ఆన్‌లైన్ పిటిషన్‌ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా

మిగతా 2వ పేజీలో..

## బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

- కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు
- నికరజలాలే లేనప్పుడు మిగులు జలాలు ఎక్కడివి
- చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం
- కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం
- బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్‌రావు



**హైదరాబాద్- నీలగిరివార్త :**

సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థివిభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సదస్సులో గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు వల్ల కలిగే నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి వెళ్తున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురుశిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అవసర మైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీం కోర్టుకు వెళ్తాం అని

మిగతా 2వ పేజీలో..





## మాటలు కలిశాయా?

- రాహుల్, రేవంత్ మధ్య గ్యాప్ తొలగిందా?
- ఢిల్లీ ప్రజెంటేషన్‌తో ఏర్పడిన గ్యాప్‌కు చెక్ పడినట్లేనా?
- రాహుల్, రేవంత్ మధ్య గ్యాప్ పూర్తిగా తొలగినట్లేనా ?
- కులగణన సర్వే అంశంతో హైకమాండ్ వద్ద మైలేజీ డబుల్ ధమాకానా?
- చాలాకాలం తర్వాత రాహుల్‌తో భేటీ రాజకీయంగా పైచేయేనా?

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీకి మధ్య గ్యాప్ ఏర్పడిందన్న చర్చకు ఢిల్లీప్రజెంటేషన్‌లో చెక్ పడిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యం. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీకి మధ్య గ్యాప్ ఉందని కొన్ని నెలలుగా చర్చ జరుగుతున్నది. ఐతే గురువారం నాటి పరిణామాలతో ఆ గ్యాప్ తొలగిపోయిందనే వాదన వినిపిస్తున్నది. తెలంగాణలో చేపట్టిన కుల గణనను రాహుల్ అభినందించడం, ఈ ప్రజెంటేషన్ సందర్భంగా సుహృద్భావ వాతావరణం కనిపించడాన్ని పలువురు ప్రస్తావిస్తున్నారు. ఢిల్లీ భేటీతో వదంతులను రేవంత్ పటాపంచలు చేశారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో ప్రత్యర్థి పార్టీలపై మరింత దూకుడు పెంచేందుకు అధిష్ఠానం కూడా అండగా ఉందనే మానసిక

మిగతా 2వ పేజీలో..

## అంతా స్విగ్గీ పాలిటిక్స్

- తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక
- సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
- జైపాల్ రెడ్డి డెమెక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో రేవంత్





**హైదరాబాద్- నీలగిరివార్త :**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ఇక్‌ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారకఅవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ జైపాల్ రెడ్డికి ప్రతి పక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు అజాత శత్రువుగా ఉన్నారని కొనియాడారు.సమాచార హక్కు చట్టం రావడంలో

మిగతా 2వ పేజీలో..



### అత్యంత విశ్వసనీయ నేతగా నరేంద్ర మోదీ

గ్లోబర్ లీడర్ సర్వేలో టాప్

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. 2 లో..

## బిసి రిజర్వేషన్లపై ఎక్కడైనా చర్చకు సిద్ధమే

- కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం
- మంత్రివర్గంలో బిసిలకు పెద్దపీట వేయాలి
- బిజెపి మెదక్ ఎంపి రఘునంద్ రావు డిమాండ్



**హైదరాబాద్- నీలగిరివార్త :**

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆయన బహిరంగ సవాల్ విసిరారు. గత మూడు రోజులుగా ఎక్కడ చూసినా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని రఘునందన్‌రావు ధ్వజమెత్తారు. నాలుగున్నర దశాబ్దాలలో బీజేపీ బీసీలకు ఏం చేసిందో నేను చెబుతా. మరి బీసీలకు కాంగ్రెస్‌పార్టీ ఏం చేసిందో పీసీసీ చీఫ్, విప్ ఆది శ్రీనివాస్ చెబుతారా అని సవాల్ విసిరారు. తాను గణాంకాలతో చర్చకు వస్తానని, ఎక్కడ రమ్మంటే అక్కడ వస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం

మిగతా 2వ పేజీలో..



### విజయవాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

- అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న వాహనం
- ఇద్దరు పోలీస్ అధికారులు మృతి

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపూర్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. 2 లో..

## గాంధీగిరీకి కొత్త భాష్యం!

- కాలానుగుణంగా జాగృతి పంథా మార్చుకుంటోంది
- ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి
- సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం
- లీడర్‌గా ఎదగాలనుకున్న వారికి జాగృతి అండ
- 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్- నీలగిరివార్త :**

కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ఉద్దేశమని చెప్పారు. తెలంగాణ జాగృతి

మిగతా 2వ పేజీలో..

## భూముల సమస్యలా? మంత్రిగారు చెప్పాల్సిందే!

- కలక్టర్లు మంత్రితో మాట్లాడుకోమని చెబుతున్నారంటున్న బాధితులు
- తప్పించుకుంటున్న కలక్టర్లు
- 30% కమీషన్‌పై రంగంలోకి బ్రోకర్లు!
- ప్రైవేట్ భూమిని ఏకంగా ప్రభుత్వ భూమి అని నమోదు
- భూభారతి చట్టం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నచందంగా తయారు
- గతంలో నిషేధంలో లేని భూములు నిషేధిత జాబితాలో
- నిషేధిత జాబితా నుంచి తొలగించడంలో మంత్రుల జోక్యం




**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**

తెలంగాణలో అమల్లోకి తెచ్చిన భూభారతి రైతుల ప్రయోజనాలను ఆశించిన స్థాయిలో నెరవేర్చలేక పోతున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యం. జిల్లా కలక్టర్లకు అధికారాలు ఇచ్చినా నిషేధితజాబితాల నుంచి భూముల్ని తొలగించే విషయాల్లో మంత్రుల జోక్యం ఉంటున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత బీఆర్ఎస్ హయాంలో ఘనంగా తెచ్చిన ధరణి రైతులకు దారుణంగా చుక్కలు

మిగతా 2వ పేజీలో..

# అత్యంత విశ్వసనీయ నేతగా నరేంద్ర మోదీ

## గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్



**న్యూఢిల్లీ, నీలగిరి వార్త :**

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీనా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

# విజయవాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

- అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న వాహనం
- ఇద్దరు పోలీస్ అధికారులు మృతి

**హైదరాబాద్- నీలగిరివార్త :** యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపూర్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న పోలీసు అధికారుల కారు అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యింది. ఇందులో ఇద్దరు అధికారులు మృతి చెందారు. మృతులు ఇద్దరూ ఏపీకి చెందిన డీఎస్పీలు చక్రధర్‌రావు(57), శాంతారావు(54)గా గుర్తించారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న స్కార్పియో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి.. రోడ్డు అవతలివైపు పడింది. అటుగా వస్తున్న లారీ.. స్కార్పియోను ఢీకొట్టడంతో వాహనం ముందు భాగం నుజ్జునుజ్జయింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వాహనంలో ఇరుక్కుపోయిన మృత దేహాలను బయటకు తీశారు. మృతులిద్దరూ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్‌లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. ప్రమాదంలో ఏఎస్పీ కోకా రామ్ ప్రసాద్, డ్రైవర్ నర్సింగరావుకు తీవ్ర గాయాలయ్యాయి. నర్సింగరావును ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదనపు ఎస్పీ రామ్‌ప్రసాద్‌కు పక్కటెముకలు, కాలు ఫ్రాక్చర్ అయింది. నర్సింగరావు భుజం ఫ్రాక్చర్ అయిందని, ఇద్దరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

# సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

- ఇతరుల వీర్యకణాలతో స్త్రీకి గర్భం
- డిఎన్ఎ టెస్టుతో బట్టబయలైన మోసం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్- నీలగిరివార్త :** సికింద్రాబాద్‌లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ బాగోతం బయటపడింది. భరత్ వీర్యంతో కాకుండా ఇతరుల వీర్యంతో ఓ స్త్రీకి గర్భం వచ్చేలా చేశారు. ఈ సెంటర్‌పై పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. పిల్లల కోసం టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఓ మహిళ ఆశ్రయించారు. తన భర్త వీర్యకణాలతో సంతానం కలిగించాలని ఆమె కోరారు. వేరే వారి వీర్యకణాలతో సంతానం కలిగించారు వైద్యురాలు. అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్ట్ చేయించారు దంపతులు. కడుపులో ఉన్న శిశువు డీఎన్ఏ వేరే వారిదిగా తేలడంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వచ్చిన దంపతులకు మగ బిడ్డ జన్మించింది. బిడ్డ ఎదుగుతున్న కొద్దీ అనారోగ్య సమస్యలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితమే పుట్టిన బాబుకి కేన్సర్ అని తేలడంతో దంపతులు షాక్‌కి గురయ్యారు. ఈ విషయం తెలియడంతో వెంటనే మరో డాక్టర్‌ను కలిశారు దంపతులు. డీఎన్ఏ టెస్ట్ చేయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే తొమ్మిదేళ్ల క్రితం సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను సీజ్ చేశారు. అక్రమంగా అనుమతులు పొంది.. మళ్లీ నిర్వహిస్తున్నారు డాక్టర్ నమ్రత. రెండు గంటలుగా రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖల ఉన్నతాధికారులు సృష్టి సెంటర్‌లో తనిఖీలు చేపట్టారు. అక్రమంగా పెద్ద ఎత్తున వీర్యం నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపించి వీర్యం సేకరిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఎవరైనా దంపతులు టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వస్తేనే.. విజయవాడ నుంచి డాక్టర్ నమ్రత వస్తున్నారు. నమ్రతను విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎంత మందికి ఇలా ట్రీ-ట్ మెంట్ ఇచ్చారు అనేదానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 30న నిసార్ రాకెట్ ప్రయోగం

**బెంగళూరు- నీలగిరివార్త :** భారత్, అమెరికా కలిసి సంయుక్తంగా తయారు చేసిన 'ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన సింథటిక్ ఎపర్చర్ రాడార్ శాటిలైట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఇది ఒక సాంకేతిక అద్భుతం, గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెబుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు నుంచి ప్రాణాలను కాపాడేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. 1.3 బిలియన్ డాలర్ల పైగా ఖర్చుతో భారత్, అమెరికాలు కలిసి ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. భారత్ లోని శ్రీహరికోట లాంచింగ్ సెంటర్ నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం జరుగుతుంది. భారతీయ రాకెట్ ద్వారా నిసార్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు.

# సంక్షోభంలో కంభం బిసి హాస్టల్?

- నెలలో 8 రోజులే పని.. జీతం మాత్రం 30 రోజులకు..?
- హస్టల్ పర్యవేక్షణంతా ఒంగోలు పికాక్ బార్‌లో?
- సంపూర్ణంగా పాటించాని ప్రభుత్వ మోను!
- వీడని దోమల బెడద?
- వార్డెన్ తప్పుల పై ప్రశ్నిస్తే షాడో సిబ్బందితో దాడులు!
- బి.సి.హస్టళ్ళ వార్డెన్‌లకు క్షేత్రస్థాయిలో రికమండేషన్స్!
- మరికొన్ని బి.సీ.వసతి గృహాల్లో దారుణమైన దుస్థితి..!





**బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త :**

ప్రభుత్వ వసతి గృహాల్లో అధికశాతం సంక్షేమమే కనిపించడం లేదు. శిథిల భవనాలు, వర్షం కురిసే గదులు, తలుపులు లేని మరుగుదొడ్లు, నీరు లేని స్నానాల గదులు ఒక్కటేమిటి.. సవాలక్ష సమస్యలు హాస్టళ్లలో తిష్ఠ వేశాయి. ప్రభుత్వాలు మారుతున్నా సంక్షేమ వసతి గృహాల సమస్యలను పట్టించుకునేవారే కనిపించడం లేదు. పేద, మధ్యతరగతి వర్గాలకు వరం వసతి గృహాలు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పట్టణంలో చదువుకోవడానికి వసతి గృహాలు ఎంతో అనుకూలం. కంభం పట్టణంలో గల ప్రభుత్వ బి.సీ.వసతి గృహంలో వసతులు కొరవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లోని బి.సి.వసతి గృహాలు సమస్యలకు కేరాఫ్‌గా నిలిచాయి. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా దయనీయ స్థితికి చేరుకున్నాయి. ఇరుకు గదులు.. అధ్వానంగా మరుగుదొడ్లు.. తలుపులు, రక్షణ గోడలేని భవనాలు.. దోమల బెడద.. తాగునీటి కొరత వంటి సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నాయి. ప్రధానంగా చదువుకున్న చోటే పడుకోవాల్సిన దుస్థితి. భోజనశాలలు లేక ఆరుబయటే తినాల్సి వస్తోంది. పూర్తిస్థాయిలో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారు. గత వైసీపీ సర్కారు ఎస్టీ, ఎస్సీ, బీసీ వసతి గృహాల అభివృద్ధికి, మరమ్మతు పనులకు కాసులు విదల్చలేదు. దీంతో కొన్నాళ్లుగా ఇబ్బందుల నడుమ విద్యార్థులు చదువులు కొనసాగించాల్సివస్తోంది. ఈ కంభం పట్టణంలో గల బిసి సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయి. ఏమాత్రం మార్పు లేదు. నేటికీ ఆరుబయట స్నానాలు తప్పట్లేదు. చాలినన్ని మరుగుదొడ్లు లేక బయటికి వెళ్లక తప్పట్లేదు. భోజనం గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచింది. వెరసి, విద్యార్థులు దీనావస్థలో మగ్గుతున్నారు. వసతులు కరువయ్యాయి. కాస్మెటిక్ చార్జీలు కూడా అందట్లేదు. దుప్పట్లు, ట్రంకు పెట్టెలు, గ్లాసులు, నోటు పుస్తకాలు చివరికి దుస్తులు కూడా ఇవ్వడం లేదు. కనీసం రక్షిత తాగునీరు కూడా లేదు. స్నానపు గదులు లేకపోవడంతో ఆరుబయటే స్నానాలు చేసే దుస్థితిని వసతిగృహ విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. ఇక బాలికల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. అరకొరగా ఉన్న మరుగుదొడ్లు, స్నానపు గదులతో నానా అవస్థలు పడుతున్నారు. సకాలంలో స్కూళ్లకు వెళ్లలేకపోతున్నారు. వీటిని బట్టి చూస్తే విద్యార్థులపై ప్రభుత్వానికి ఏపాటి చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు. హాస్టళ్ల పర్యవేక్షణను అధికారులు గాలికొదిలేశారు. అత్యధిక వసతి గృహాల్లో ఇదే పరిస్థితి ప్రస్ఫుటమవుతోంది. ఏ వసతి గృహాల్లోనూ ప్రభుత్వ నిబంధనలుగానీ, మెనూగానీ అమలుకు నోచుకోవడం లేదు." వార్డెన్లు " స్థానికంగా ఉండట్లేదు. కంభం బిసి బాలురు సంక్షేమ హాస్టల్ ను ' నీలగిరి వార్త ' బృందం విజిట్ చేసింది. ఆ సందర్భంగా వెలుగుచూసిన అంశాలను పరిశీలిస్తే.. ఈ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల దీనావస్థ ఏపాటిదో ప్రస్ఫుటమవుతుంది.

**63 మంది విద్యార్థులకు 3 మరుగుదొడ్లే..**

కంభం పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో 63మంది విద్యార్థులున్నారు. వీరు కాలకృత్యాలు తీర్చుకునేందుకు 10మందికి ఒకటి చొప్పున 6 మరుగుదొడ్లు ఉండాలి. 3 మాత్రమే ఉన్నాయి. స్నానపు గదుల పరిస్థితీ అంతే. దీంతో అత్యధిక మంది విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఆరు బయటకు వెళ్లాల్సి వస్తోంది. స్నానం చేయాలంటే గంటల తరబడి వేచి చూడాల్సిందే. వసతిగృహం దుమ్మూధూళితో నిండిపోయింది. విద్యార్థులు అక్కడే నిద్రపోవాల్సి వస్తోంది. తద్వారా అనారోగ్యం బారిన పడుతున్నారు.

**ముసర మధ్యే అల్పాహారం,భోజనం**

హాస్టల్‌లో విద్యార్థినులు అల్పాహారమైనా భోజనమైనా ముసర మధ్యనే చేయాల్సి వస్తోంది. వసతిగృహంలోగానీ.. ఆరుబయటగానీ శుభ్రం చేసే నాథుడే కరువయ్యాడు. దీంతో అపరిశుభ్రత మధ్యే విద్యార్థినులు చదువులు సాగిస్తున్నారు. ఇడ్లీలోకి చేసిన చట్నీ చూస్తే.. ఇది సాంబారేమోనని అనుకోక తప్పదు. అంత నీళ్లగా చేశారు. ఆ చట్నీతోనే కడుపు నింపుకుంటున్నారు. విద్యార్థినులకు ఇచ్చిన అరటిపండ్లు కుళ్లిపోయాయి. కొందరు గత్యంతరంలేక వాటినే తింటుండగా.. మరికొందరు పడేస్తున్నారు.

**కంపుకొడుతున్న మరుగుదొడ్లు...**

ఈ బీసీ బాలుర వసతిగృహాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయి. వాటికి ఏర్పాటు చేసిన తలుపులు విరిగిపోయాయి. బేసిన్లు పగిలిపోయాయి. దీంతో ఆ మరుగుదొడ్లలోకి కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లాలంటే విద్యార్థులు జంకుతున్నారు. ఎక్కడ రోగాలు వస్తాయోనని భయపడుతున్నారు. దీంతో బయటికెళ్తున్నారు. రాత్రి సమయాల్లో బహిర్భూమికి వెళ్లాలంటే భయపడుతున్నారు. స్నానాలు సైతం బయటే చేయాల్సి వస్తోంది. తాగునీరు బయటి నుంచి తెప్పించుకోవాల్సి వస్తోంది..

**మెనూకు తిలోదకాలే...**

ఈ బి.సి.హాస్టల్‌లో మెనూకు తిలోదకాలిస్తున్నారు. అల్పాహారం కింద విద్యార్థులకు పొంగల్ వడ్డించాల్సి ఉండగా.. ఆ స్థానంలో ఉదయమే అన్నం, వంకాయ బజ్జీ పెట్టారు. వాటితోనే విద్యార్థులు సరిపెట్టుకుంటున్నారు.

**నీళ్ల పప్పే దిక్కు...**

ఈ వసతి గృహంలో 63మంది విద్యార్థులున్నారు. ఉదయం అల్పాహారానికి 36మంది మాత్రమే హాజరయ్యారు. అదేమంటే అల్పాహారం తినలేమని విద్యార్థులు చెబుతున్నారు. సాయంత్రం భోజనం చూస్తే నీళ్ల పప్పు, నీళ్ల రసంతోనే కడుపు నింపుకుంటున్నామని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. వార్డెన్ చుట్టపు చూపుగా వచ్చిపోతున్నారు. విద్యార్థుల భద్రతను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇప్పటికైనా ప్రకాశంజిల్లా బీసీ వెల్ఫేర్ వసతి గృహాల క్షేత్రస్థాయి అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి, వసతి గృహాల సంక్షేమంపై వార్డెన్ల పని తీరుపై డేగ కన్నుతో పరిశీలించి, తద్వారా విధి నిర్వహణలో స్థానికంగా ఉండకుండా, చుట్టపు చూపుగా హాస్టల్కు వచ్చిపోతున్న సిబ్బందిపై కొరడా గులిపిస్తే తప్ప.. బీసీ సంక్షేమ వసతి గృహాల్లో సంక్షేమంకు ఆనవాళ్ళైనా మిగులుతాయని పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్‌కుమార్ నీలగిరివార్త దినపత్రిక ప్రతినిధులతో తెలిపారు..

# బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

హరీశ్‌రావు తెలిపారు. గోదావరిలో తెలంగాణకు 967 టీఎంసీలు, ఏపీకి 513 టీ-ఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరద జలాలు అంటున్నాడని, లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు. నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావని చంద్రబాబును హరీశ్‌రావు నిలదీశారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటు న్నాడని మండిపడ్డారు. కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ 2020లోనే కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారని.. సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల గోదావరి జలాల్లో తెలంగాణకు 1950 టీఎంసీలు కేటాయించాలని కోరారని తెలిపారు. హైదరాబాద్ నీటి అవసరాలు, పరిశ్రమల కోసం వాటిని వినియోగించుంటామని లేఖలో పేర్కొన్నారని చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు 400 టీ-ఎంసీలు వినియోగించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ లెక్క తేలకుండా బనకచర్ల ప్రాజెక్టు ఎట్లా కడుతావని రేవంత్ రెడ్డి అడుగాలి కదా అని ఆయన ప్రశ్నించారు. గోదావరి నీళ్లు లెక్క తేలకుండా, వాటా తేలకుండా రాత్రికి రాత్రి ప్రాజెక్టు కడితే తెలంగాణ ఊరుకోదని స్పష్టం చేశారు. దీనికి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నా తెలంగాణ సమాజం ఒప్పుకోదని అన్నారు. నీళ్ల కోసం మరోసారి ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తుందని, మరోసారి యూనివర్సిటీలు ఉద్యమ వేదికలు అవుతాయని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్టు కోసం రేవంత్ రెడ్డి సంతకాలు పెడితే కేసీఆర్ ఊరుకోడు.. రైతులు ఊరుకోరు. సుప్రీంకోర్టుకైనా వెళ్తాం.. రోడ్లను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.

# పోలీసులు రేవంత్ కట్టుబానిసలు

మొదటిపేజీ తరువాయి..

ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్ప ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్‌స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళారని తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తితో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందన్నారు. పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు.

# మాటలు కలిశాయా?

మొదటిపేజీ తరువాయి..

స్థైర్యం రేవంత్ రెడ్డికి ఈ సమావేశం ద్వారా అందిందని అంటున్నారు. గత కొంతకాలంగా రాహుల్, రేవంత్ రెడ్డి మధ్య గ్యాప్ ఉందనే ప్రచారం సాగుతోంది. తెలంగాణలో అదానీ పెట్టుబడులను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించడం రాహుల్‌కు నచ్చలేదని గతంలోనే వార్తలు వచ్చాయి. ఒకవైపు మోదీ, అదానీ లింకులపై రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో పోరాటం చేస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అదానీని ఆహ్వానించడాన్ని అప్పట్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా తప్పుపట్టింది. తర్వాత ఆ తప్పును దిద్దుకున్నప్పటికీ అప్పటికే నష్టం జరిగిపోయిందనే అభిప్రాయాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే పలు సందర్భాల్లో ఢిల్లీకి వెళ్లినా రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ లభించలేదని ప్రచారం జరిగింది. వారిద్దరి మధ్య నెలకొన్న గ్యాప్ ఇందుకు కారణమని మీడియాలో కథనాలు వచ్చాయి. రాహుల్ వరంగల్ పర్యటన రద్దు కావడం కూడా గ్యాప్ ప్రచారానికి ఊతమిచ్చింది. ఐతే రాష్ట్రంలో జరిగే ప్రతి పరిణామాన్ని ఎప్పటికప్పుడు రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి ఫోన్ ద్వారా తెలియజేస్తున్నారని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. అయితే ఢిల్లీ వెళ్లినప్పుడు అపాయింట్‌మెంట్ ఎందుకు లభించడం లేదన్న విషయంలో సంతృప్తికర సమాధానాలు మాత్రం రేవంత్ సన్నిహిత వర్గాల నుంచి రావడం లేదు. ఇన్ని ప్రచారాల నేపథ్యంలో తాజాగా ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీలకు కుల గణనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనికి సోనియా మినహా పార్టీ అగ్రనాయత్వం హాజరైంది. ఈ సమావేశంలో మాట్లాడిన రాహుల్ రేవంత్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. కులగణన చేయాలని రేవంత్‌కు చెప్పానని, రేవంత్‌ను తక్కువ అంచనా వేసినప్పటికీ కుల గణన విషయంలో అంచనాలకు మించి పనిచేశారని ప్రశంసించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా ప్రసంగం ముగించుకుని కిందికి వస్తున్న రేవంత్ కోసం రాహుల్ తన కుర్చీ నుంచి లేచి నిలబడ్డారు.

# అంతా స్విగ్గీ పాలిటిక్స్

మొదటిపేజీ తరువాయి..

జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్సిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

# బిసి రిజర్వేషన్లపై చర్చకు సిద్ధమే

మొదటిపేజీ తరువాయి..

మళ్ళీ ఏర్పాటు చేయాలని, బిసిలకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉంటే ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వడం కరెక్టేనా ఆది సీనన్నా అని ప్రశ్నించారు.

# గాంధీగిరీకి కొత్త భాష్యం!

మొదటిపేజీ తరువాయి..

ఆధ్వర్యంలో కొంపల్లి శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. జాగృతి కార్యకర్తలకు మానవీయ, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

# భూముల సమస్యలా? మంత్రిగారు చెప్పాల్సిందే!

మొదటిపేజీ తరువాయి..

చూపించింది. ఇదే విశయం గత ఎన్నికలకు ముందు ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతలు తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో పడేస్తామని, రైతుల సమస్యల పరిష్కారానికి గొప్ప విధానం తీసుకొస్తామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడానికి ఇది కూడా కీలక అంశంగా పనికి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ధరణి స్థానంలో భూభారతి పేరిట కొత్త చట్టం తీసుకొచ్చింది. భూమి వ్యవహారాల నిపుణుల సారథ్యంలో సామాన్య రైతులకు ఎంతో ప్రయోజనం కలిగించేలా భూభారతిచట్టాన్ని తీసుకొచ్చినా అమలు విషయంలో మాత్రం వారిని తీవ్ర నిరాశకు గురి చేస్తు న్నది. భూమి వివాదాల పరిష్కారంలో జిల్లా కలక్టర్లు, ఆర్డీవోలకు పరిష్కారాలకు భూభారతి చట్టం చెబుతున్నది. మిస్సింగ్ సర్వే నంబర్లు, మిస్సింగ్ ఎక్స్‌టెంట్లు, కోర్టు ఆదేశాల అమలు, పట్టాదార్ పాస్‌పుస్తకాలు, వైవాటు కబ్జాలు, సాదా బైనామాలు, భూమి విస్తీర్ణం, పేర్ల తప్పొప్పుల సవరణ ఇలా దాదాపు 42 రకాల భూమి సమస్యలను పరిష్కరించే అధికారం భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కలక్టర్లు, ఆర్డీవోలకు అప్పగించింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 27-7-2025





## వరదనీటి ప్రవాహం.. వాహనదారుల ఇక్కట్లు



డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

ఆంధ్ర, ఒడిశా ప్రధాన రహదారిలోని శాంతినగర్ ఆనుకుని ఉన్న వంతెనలో వరదనీటి ప్రవాహంతో వాహనదారులు ఇక్కట్లకు గురువుతున్నారు. అల్పపీడన ప్రభావంతో మండలంలో విస్తారంగా వర్షం కురుస్తోంది. గెడ్డలు, వాగులు ప్రమాదకరంగా ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఆంధ్ర, ఒడిశాకు ప్రధాన రహదారిగా ఉన్న శాంతినగర్ సమీపంలోని వంతెనలో వరదనీటి నిండుకోవడంతో రెండు రాష్ట్రాల వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

## వేడుకగా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గునూరు మల్లు నాయుడు జన్మదినం



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

అధికార తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు జన్మదినోత్సవ సందర్భంగా శనివారం చోడవరం మాడుగుల ఎమ్మెల్యేలు ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి,చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నియోజవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చోడవరంలో విషజ్వరాల విలయతాండవం

**ప్రభుత్వ ఆసుపత్రి (సిహెచ్ సి)లో పెరుగుతున్న ఓ.పి**

**ఎపిడమిక్ సీజన్లో అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యాధికారులు**



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం చుట్టుపక్కల గ్రామాల్లో విష జ్వరాలు విలయతాండవం చేస్తుండడంతో, ఎపిడమిక్ సీజన్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు కొన్ని సూచనలు తెలిపారు . చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మీడియాతో మెడికల్ సూపర్నెంట్ దినేష్ కుమార్ మాట్లాడుతూ వానలు కురుస్తుండడం, వాతావరణంలో కలుగుతున్న అనేక మార్పులు రీత్యా అంటువ్యాధులు విష జ్వరాలు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉందని తెలియజేశారు దీనిపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యం పై ఎటువంటి అశ్రద్ధ చేయకూడదు అన్నారు. రోజుకు ఓపి 200 నుంచి 400 వరకు వస్తున్నట్లుగా తెలిపారు జ్వరం సోకిన వ్యక్తులు తక్షణమే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో తనిఖీలు చేయించుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. బయట ఆహార పదార్థాలు, జంక్ ఫుడ్స్ నిల్వ చేసిన ఆహార పదార్థాలు తీసుకోకూడదని తెలియజేశారు. విష జ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, డయేరియా కేసులు తరచు నమోదు అవుతున్నాయన్నారు. చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని భాగాలకు సంబంధించి పదిమంది డాక్టర్లు విధుల్లో ఉన్నట్లు తెలిపారు. వారిలో పిల్లల వైద్యులు, దంత వైద్యులు, సాధారణ వైద్యులు, ఫిజియోథెరపీ మత్తు వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యులు ఉన్నట్లు తెలియజేశారు. త్వరలో ఎక్స ఎక్విప్మెంట్ వచ్చి ఉన్నది మన పరిధిలో డెలివరీ కేసులు. ఫ్యామిలీ ప్లానింగ్ కేసులు నమోదయితున్నట్టు రోజుకు ఓపి 200 నుండి 400 వరకు వస్తున్నదన సౌకర్యము ఉన్నట్ల తెలియజేశారు.

## 9వ జిల్లా అదనపు కోర్టు నూతన జడ్జిని కలిసిన పోలీసులు



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరంలోని 9వ అదనపు జిల్లా అదనపు కోర్టు నూతన జడ్జిగా బాధ్యతలు చేపట్టిన ఎం.హరినారణ ను సర్కిల్ పోలీసులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు . జడ్జిని కలిసిన వారిలో చోడవరం సీఐ అప్పలరాజు, కొత్తకోట పాడేరు సీఐలు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గౌరవ న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలియజేసి, న్యాయవ్యవస్థ పట్ల తమ గౌరవాన్ని వ్యక్తపరిచారు.

# ప్రభుత్వ పాఠశాల పై వైసిపి కక్ష సాధింపు..?

**గడిచిన ఐదేళ్లలో చర్చిలో ప్రభుత్వ పాఠశాల నిర్వహణ..?**

**సభ్య సమాజం సిగ్గుపడాలి..!ప్రభుత్వ పాఠశాలకు స్థలం లేదంటే..?**

**ప్రభుత్వ పాలకులలో చిత్తశుద్ధి లోపించింది : రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్**

**తక్షణమే విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించి.. రాజీనామా చేయాలి : పి.ఎ.యఫ్ డిమాండ్**

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

ప్రకాశంజిల్లా తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు పంచాయితీలోని లింగారెడ్డి కాలనీలో గత ఐదేళ్ల నుంచి చర్చిలోనే బడిని కొనసాగిస్తున్నారు.లింగారెడ్డి కాలనీకి 2017లో ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలను మంజూరు చేసింది. రెండేళ్లపాటు ఒక అద్దె గదిలో పాఠశాలను నిర్వహించి



తర్వాత పాఠశాల యాజమాన్యం చర్చిలో పాఠశాలను నిర్వహిస్తునారు.గత ఐదేళ్ల నుంచి చర్చిలోనే విద్యాబోధనను నిర్వహిస్తున్నారు ఉపాధ్యాయులు.ఈ నేపథ్యంలో భాగంగానే శనివారం నాడు పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి విజయ్ కుమార్ " స్పందించి తన బృందంతో స్వయంగా వెళ్లి పరిశీలించి అనంతరం తర్లుపాడు



మండలం మెజిస్ట్రేట్ కు, మార్కాపురం సబ్ కలెక్టర్ లను కలిసి చర్చిలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలకు తక్షణమే శాశ్వత భవనం నిర్మాణాన్ని చేపట్టాలాన్ని,లేకుంటే ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ వెంటనే రాజీనామా ప్రకటించాలంటూ పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పి.ఎ.ఎఫ్ బృంద సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# " సంక్షోభంలో " కంభం బి.సి.హాస్టల్ ..?

**నెలలో 8 రోజులే పని..జీతం మాత్రం 30 రోజులకు..?**

**హాస్టల్ పర్యవేక్షణంతా ఒంగోలు " పికాక్ " బార్ లో..?**

**సంపూర్ణంగా పాటించాని ప్రభుత్వ ' మోను '..!**

**వీడని దోమల బెడద..?**

**వార్డెన్ తప్పుల పై ప్రశ్నిస్తే " షాడో సిబ్బంది "తో దాడులు..!**

**బి.సి.హాస్టళ్ళ వార్డెన్ లకు క్షేత్రస్థాయిలో రికమండేషన్లు..!**

**మరికొన్ని బి.సీ.వసతి గృహాల్లో దారుణమైన దుస్థితి..!**

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

ప్రభుత్వ వసతి గృహాల్లో అధికశాతం సంక్షేమమే కనిపించడం లేదు.శిథిల భవనాలు,వర్షం కురిసే గదులు,తలుపులు లేని మరుగుదొడ్లు,నీరు లేని స్నానాల గదులు ఒక్కటేమిటి..సవాలక్ష సమస్యలు హాస్టళ్లలో తిష్ఠ వేశాయి.ప్రభుత్వాలు మారుతున్నా సంక్షేమ వసతి గృహాల సమస్యలను పట్టించుకునేవారే కనిపించడం లేదు.పేద,మధ్యతరగతి వర్గాలకు వరం వసతి గృహాలు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పట్టణంలో చదువుకోవడానికి వసతి గృహాలు ఎంతో అనుకూలం. కంభం పట్టణంలో గల ప్రభుత్వ బి.సీ.వసతి గృహంలో వసతులు కొరవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లోని బి.సి.వసతిగృహాలు సమస్యలకు కేరాఫ్గా నిలిచాయి.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా దయనీయ స్థితికి చేరుకున్నాయి.ఇరుకు గదులు..అధ్వానంగా మరుగుదొడ్లు..తలుపులు,రక్షణ గోడలేని భవనాలు..దోమల బెడద..తాగునీటి కొరత వంటి సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నాయి. ప్రధానంగా చదువుకున్న చోటే పడుకోవాల్సిన దుస్థితి. భోజన శాలలు లేక ఆరుబయటే తినాల్సి వస్తోంది. పూర్తిస్థాయిలో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారు. గత వైసీపీ సర్కారు ఎస్టీ,ఎస్సీ,బీసీ వసతిగృహాల అభివృద్ధికి,మరమ్మతు పనులకు కాసులు విదల్చలేదు.దీంతో కొన్నాళ్లుగా ఇబ్బందుల నడుమ విద్యార్థులు చదువులు కొనసాగించాల్సివస్తోంది.

ఈ కంభం పట్టణంలో గల బిసి సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయి.ఏమాత్రం మార్పు లేదు.నేటికీ ఆరుబయట స్నానాలు తప్పట్లేదు.చాలినన్ని మరుగుదొడ్లు లేక బయటికి వెళ్లక తప్పట్లేదు.భోజనం గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచింది.వెరసి,విద్యార్థులు దీనావస్థలో మగ్గుతున్నారు.వసతులు కరువయ్యాయి.కాస్మెటిక్ చార్జీలు కూడా అందట్లేదు. దుప్పట్లు,ట్రంకు పెట్టెలు,గ్లాసులు,నోటు పుస్తకాలు చివరికి దుస్తులు కూడా ఇవ్వడంలేదు.కనీసం రక్షిత తాగునీరు కూడా లేదు.స్నానపు గదులు లేకపోవడంతో ఆరుబయటే స్నానాలు చేసే దుస్థితిని వసతిగృహ విద్యార్థులు ఎదుర్కొంటున్నారు.ఇక బాలికల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. అరకొరగా ఉన్న మరుగుదొడ్లు,స్నానపు గదులతో నానా అవస్థలు పడుతున్నారు.సకాలంలో స్కూళ్లకు వెళ్లలేకపోతున్నారు.వీటిని బట్టి చూస్తే విద్యార్థుల పై ప్రభుత్వానికి ఏపాటి చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు.హాస్టళ్ల పర్యవేక్షణను అధికారులు గాలికొదిలేశారు.అత్యధిక వసతి గృహాల్లో ఇదే పరిస్థితి ప్రస్ఫుటమవుతోంది.ఏ వసతి గృహాల్లోనూ ప్రభుత్వ నిబంధనలు గానీ,మెనూగానీ అమలుకు నోచుకోవడం లేదు." వార్డెన్లు " స్థానికంగా ఉండట్లేదు. కంభం బిసి బాలురు సంక్షేమ హాస్టల్ ను ' నీలగిరి వార్త ' బృందం విజిట్ చేసింది.ఆ సందర్భంగా వెలుగుచూసిన అంశాలను పరిశీలిస్తే..ఈ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల దీనావస్థ ఏపాటిదో ప్రస్ఫుటమవుతుంది.

**63 మంది విద్యార్థులకు 3 మరుగుదొడ్లే..**


కంభం పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో 63మంది విద్యార్థులున్నారు.వీరు కాలకృత్యాలు తీర్చుకునేందుకు 10 మందికి ఒకటి చొప్పున 6 మరుగుదొడ్లు ఉండాలి.3మాత్రమే ఉన్నాయి. స్నానపు గదుల పరిస్థితీ అంతే.దీంతో అత్యధిక మంది విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఆరు బయటకు వెళ్లాల్సి వస్తోంది.స్నానం చేయాలంటే గంటల తరబడి వేచి చూడాల్సిందే. వసతిగృహం దుమ్మూధూళితో నిండిపోయింది. విద్యార్థులు అక్కడే నిద్రపోవాల్సి వస్తోంది.తద్వారా అనారోగ్యం బారిన పడుతున్నారు.

**ముసర మధ్యే అల్పాహారం,భోజనం**

హాస్టల్లో విద్యార్థినులు అల్పాహారమైనా... భోజనమైనా ముసర మధ్యనే చేయాల్సి వస్తోంది. వసతిగృహంలోగానీ.. ఆరుబయటగానీ శుభ్రంచేసే నాథుడే కరువయ్యాడు.దీంతో అపరిశుభ్రత మధ్యే విద్యార్థినులు చదువులు సాగిస్తున్నారు. ఇడ్లీలోకి చేసిన చట్నీ చూస్తే..ఇది సాంబారేమోనని అనుకోక తప్పదు. అంత నీళ్లగా చేశారు.ఆ చట్నీతోనే కడుపు నింపుకుంటున్నారు.విద్యార్థినులకు ఇచ్చిన అరటిపండ్లు కుళ్లిపోయాయి.కొందరు గత్యంతరంలేక వాటినే తింటుండగా..మరికొందరు పడేస్తున్నారు.

**కంపుకొడుతున్న మరుగుదొడ్లు...**

ఈ బీసీ బాలుర వసతిగృహాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయి.వాటికి ఏర్పాటు చేసిన తలుపులు విరిగిపోయాయి.బేసిన్లు పగిలిపోయాయి. దీంతో ఆ మరుగుదొడ్లలోకి కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లాలంటే విద్యార్థులు జంకుతున్నారు.ఎక్కడ రోగాలు వస్తాయోనని భయపడుతున్నారు.దీంతో బయటికెళ్తున్నారు. రాత్రి సమయాల్లో బహిర్భూమికి వెళ్లాలంటే భయపడుతున్నారు.స్నానాలు సైతం బయటే చేయాల్సి వస్తోంది.తాగునీరు బయటి నుంచి తెప్పించుకోవాల్సి వస్తోంది..






**' మెనూ 'కు తిలోదకాలే...**

ఈ బి.సి.హాస్టల్లో మెనూకు తిలోదకాలిస్తున్నారు. అల్పాహారం కింద విద్యార్థులకు పొంగల్ వడ్డించాల్సి ఉండగా..ఆ స్థానంలో ఉదయమే అన్నం,వంకాయ బజ్జీ పెట్టారు.వాటితోనే విద్యార్థులు సరిపెట్టుకుంటున్నారు.

**నీళ్ల పప్పే దిక్కు...**

ఈ వసతి గృహంలో 63మంది విద్యార్థులున్నారు. ఉదయం అల్పాహారానికి 36మంది మాత్రమే హాజరయ్యారు.అదేమంటే అల్పాహారం తినలేమని విద్యార్థులు చెబుతున్నారు.సాయంత్రం భోజనం చూస్తే నీళ్ల పప్పు,నీళ్ల రసంతోనే కడుపు నింపుకుంటున్నామని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు.వార్డెన్ చుట్టపుచూపుగా వచ్చిపోతున్నారు.విద్యార్థుల భద్రతను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.ఇప్పటికైనా ప్రకాశంజిల్లా బీసీ వెల్ఫేర్ వసతి గృహాల క్షేత్రస్థాయి అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి,వసతి గృహాల సంక్షేమం పై వార్డెన్ల పనితీరు పై డేగకన్నుతో పరిశీలించి,తద్వారా విధినిర్వహణలో నిత్యం స్థానికంగా ఉండకుండా, చుట్టపు చూపుగా హాస్టల్కు వచ్చి పోతున్న సంబంధిత సిబ్బంది పై కొరడా గులిపిస్తే తప్ప..బీసీ సంక్షేమ వసతి గృహాల్లో " సంక్షేమం"కు ఆనవాళ్ళైనా మిగులుతాయని పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి విజయ్ కుమార్ "ఈ యొక్క రివ్యూ లో భాగంగా నీలగిరి వార్త దినపత్రిక ప్రతినిధులతో ఆయన తెలిపారు..

## జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మాణం చేయాలి

ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రహరీ గోడ నిర్మాణం చేయాలి,బాలుర వసతి గృహంలో బాత్ రూమ్లు మరమ్మతులు చేయాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొ౹రా.కార్తీక్ శ్రీను డిమాండ్ చేశారు,ముంచంగి పుట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి కొ౹రా.త్రినాధ్, జిల్లా అధ్యక్షుడు కొ౹రా.కార్తిక్ శ్రీను విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకొన్నారు,ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు అయిన గంజాయి,బీడీ సిగరెట్టు గుట్కాలు,మద్యంకి దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువు కావాలని,రోజు వారిగా ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని,మనకు రాజ్యాంగం కల్పించిన హక్కులు,చట్టాలు రక్షణ కోసం బాధ్యతగా మీ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు,అలాగే కళాశాలలో ప్రహరీ గోడ నిర్మాణం చేయాలి, బాలుర వసతి గృహంలో బాత్ రూమ్స్ మరమ్మతులు చేయాలనీ,నిర్మాణ దశలో ఆగి ఉన్న భవనాలు,మరియు అదనపు తరగతి భవనాలు,డైనింగ్ హాల్ నిర్మాణం చేయాలని,బాలికల వసతి



గృహంలో నైట్ వాచి మెన్, సెక్యూరిటీలు నియామకం చేయాలని బాలుర వసతి గృహాలో బెడ్ మంచాలు,ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు,ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు.అధ్యక్ష కార్యదర్శులుగా కె.పవన్ చంద్,వి. భాస్కర్,బాలికల కన్వీనర్ గా ఎం.మమిత,కో కన్వీనర్గా ఎం.మల్లేశ్వరి,కమిటీ సభ్యులుగా సుబ్బు, బుజ్జి,విష్ణు,జగన్,కైలాస్, సరస్వతి, నితిసా, జ్యోతి, అమిత,శ్రావ్య,సుమిత్ర, ఇంద్రజ,నందిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ విద్య రంగం సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## బడిమెలలో సుపరి పాలనతో తొలి అడుగు



డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని అరమ పంచాయతీ బడిమెల గ్రామంలో జోరుగా వర్షం కురుస్తున్న లెక్క చేయకుండా సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర ఇంటింటికెళ్లి కరపత్రాలను అందజేస్తూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని గిరిజన కుటుంబాలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరావు, మాజీ సర్పంచి సుబ్బారావు, క్లస్టర్ ఇన్చార్జి నాగరాజు, నాయకులు కోగేశ్వరరావు, వెంకటరావు, సిద్దు, బాలుదొర పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీగా ఎల్కతుర్తి

. హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి వేరుగా ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ

. హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు స్థానిక మండల ప్రజలు

. మండల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కి కృతజ్ఞతలు

. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జూలై 26



మండల అభివృద్ధి రూపురేఖలు మారుస్తున్న హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి మండల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి శనివారం రోజున మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి అనుబంధ మండలంగా ఎల్కతుర్తి ఉండేదని మండల పరిధిలోని రెట్కతులకు హుజురాబాద్‌కి వెళ్ళడం ఇబ్బంది కరంగా ఉండేది అని రైతులు ఇబ్బంది పడేవారాన్ని తెలిపారు ఇక రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి భీమదేవరపల్లి ఎల్కతుర్తి మండలాలను వేరుగా చేసి రెండు మండలాలను కలిపి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీగా ఎల్కతుర్తి మండలాన్ని మంజూరు చేస్తూ జీవో జారీ చేయడమైందని తెలిపారు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీగా ఏర్పాటుకు కృషి చేసిన మంత్రికి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పి4 పనులు సమర్ధవంతంగా చేపట్టాలి

ఆధార్ నమోదు వేగవంతం చేయండి

గృహనిర్మాణాలపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్



అల్లూరి జిల్లా పాడేరు నిలగిరి వార్త ప్రతినిధి

పి4 పనులు సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం కలక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి పి4, ఆధార్ డ్రైవ్ స్టేటస్, స్వర్ణ ఆంధ్ర, గృహనిర్మాణాలు, ఆది కర్మయోగి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ నమోదు వేగవంతం చేయాలని,గృహనిర్మాణాలపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గం స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారులకు నియమించడం జరిగిందన్నారు. సోమవారం నుండి జిల్లాలో పి4 విజన్ యాక్షన్ యూనిట్ పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. ప్రతీ శనివారం సాయంత్రం రివ్యూ సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి వారానికి ఒక్క రోజు మండలంలో పర్యటించి పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి బంగారు కుటుంబాలను గుర్తించాలని సూచించారు. పి4 కి సంబంధించి సోమవారం 11.00 గంటలకి పత్రికా సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులతో అన్నారు. అది కర్మయోగి అన్నది సర్వే కాదని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. అది కర్మయోగి నిర్వహణపై ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ముందుగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోని పనుల పురోగతిపరిశీలించాలన్నారు. మండల, శాఖల వారీగా ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించి తరువాత యాక్టివిటీ నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు ప్రణాళిక రూపొందించుకొని మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు.పాడేరు, అరకు, రంపచోడవరం నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, సిబ్బంది కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ,రంపచోడవరం పిఓ కె. సింహాచలం, చింతూరు పిఓ అపూర్వ భారతి, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ హాజరైయ్యారు.కలెక్టరేట్ విసి హాలు నుండి ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.లోకేష్, డ్వామా పిడి డా.విద్యాసాగర్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, సిపిఓ పి.వి.ఎల్.ప్రసాద్, పంచాయతీ రాజ్, పరిశ్రమల శాఖ, ట్రెజరీ సంబంధిత శాఖల అధికారులు, నియోజకవర్గ నోడల్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# గోమంగి ప్రత్యేక మండలానికి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి

ప్రత్యేక మండలాలకై ప్రభుత్వం జీవో 1378 ను విడుదల చేసింది

టిడిపి డివిజన్ నాయకులు పాంగి, పాండురంగ స్వామీ

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం గోమంగిలో ప్రత్యేక మండలానికి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని,ప్రత్యేక మండలాలకై ప్రభుత్వం జీవో 1378 ను విడుదల చేసిందని టిడిపి డివిజన్ నాయకులు పాంగి, పాండురంగ స్వామీ అన్నారు.శనివారంఅల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో జిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రత్యేక మండలాలకై కూటమి ప్రభుత్వం 22-7-2025 న ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి జీవో నెంబర్1378 ను ప్రభుత్వం విడుదల చేసిందని పెదబయలు మండలం గోమంగి ప్రత్యేక మండల ఏర్పాటు చేయాలని గతం నుండి డిమాండ్ ఉన్నప్పటికీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రత్యేక మండలాలు ఏర్పాటుకు ప్రభుత్వం జీవో జారీ చేయడం ఎంతో సంతోషకరమని అయితే ప్రభుత్వం గోమంగి ప్రత్యేక మండల ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక ఏళ్ల నుండి గోమంగి ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ గతంలో గత వైసిపి ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వంలో ప్రజల కోరిక తీర్చేందుకే ప్రభుత్వం జీవో జారీ చేసిందని ఆ దిశగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవలసిన బాధ్యత అధికారుల మీద ఉందని ప్రత్యేక మండల ఏర్పాటుకు ప్రత్యేక కమిటీ వేసి ఉందని, గోమంగి ప్రత్యేక మండలానికి ఏ పంచాయితీలు గోమంగి మండల పరిధిలో వస్తుందో పంచాయతీ ప్రజల అభిప్రాయ సేకరణలు భౌగోళికంగా ఏది ఏ ఏ పంచాయతీలూ చేర్చాలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగినప్పుడు మాత్రమే ఒక నిర్ణయం తీసుకొని కమిటీ వారికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని ఆంధ్ర, తెలంగాణ విభజన తరువాత గత ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ కనీసం గత వైసిపి ప్రభుత్వం కనీసం ముందుకు వేయలేదని కూటమి ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా అభీష్టం మేరకు గోమంగి ప్రత్యేక మండలం ఏర్పాటు ఖాయమని ఆశ భావాన్ని టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కజ్జా అచ్చిబాబు తాంగుల, మహేష్ జంపారంగి తిరుపతి కొర్ర, రాజారావు పాల్గొన్నారు.

# అద్వాన్న రహదారుల విషయమై చోడవరం కోర్టుకు హాజరైన ప్రభుత్వాధికారులు

గుత్తేదారు, చీఫ్ ఇంజనీర్లు వ్యక్తిగతంగా హాజరు అవ్వాలన్న కోర్టు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

అద్వాన్న రహదారులపై ప్రజా ప్రయోజన పిటిషన్ కింద లోక్ అదాలత్ లో కోర్టుకెక్కిన న్యాయవాదుల వాయిదాపై శనివారం రహదారులు భవనములు శాఖ అధికారులు 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి హరినారాయణ ఎదుట హాజరయ్యారని పిటిషన్ దారులు అయిన న్యాయవాదులు కాంద్రేగుల డేవిడ్, భూపతి రాజు, ఏ. భరత్ భూషణ్ లు తెలియజేశారు. రహదారులు మరమ్మతుల పై గత నెల న్యాయవాదులు ప్రజా ప్రయోజన పిటిషన్ కింద 9వ అదనపు జిల్లా కోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. దీనిపై పిటిషన్ దారులు విలేకరులతో మాట్లాడుతూ 9వ అదనపు జిల్లా జడ్జి కోర్టుకు హాజరయిన అధికారుల్లో జిల్లా కలెక్టర్ తరపున ఆర్ అండ్ బి ఈ.ఈ. సాంబశివరావు, ఏ.ఈ.సత్య ప్రసాద్‌లు వున్నారు. గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా రహదారులు ఛిద్రమవుతున్నాయని, వేసిన రహదారులకు నిర్వహణ లోపం కూడా ఉందంటూ అధికారులు న్యాయమూర్తి ఎదుట తమ వాంగ్మూలంలో తెలియపరచారన్నారు. దీనిపై గుత్తేదారు ఏ.యశ్వంత్, ఆర్ అండ్ బి, ఎన్ డి బి ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ లు ఆగస్టు 23 న వ్యక్తిగతంగా హాజరు కావాలని న్యాయమూర్తి హరి నారాయణ నోటీసులు వెలువరించినట్లు తెలిపారు. అధ్వాన్న రహదారులు, గోతులమయంగా మారిన బి.ఎన్. రోడ్డు విషయంలో పిటిషనర్ తరఫున వాదనలు పై న్యాయమూర్తి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలియజేశారు. ప్రజా ప్రయోజన పిటిషన్ కింద గుత్తేదారు, అధికారుల మెడలు వంచి బి.ఎన్. రోడ్డు బాగుపడేట్లు చేయగలరనే ఆశాభావాన్ని పిటీషనర్లైన న్యాయవాదులు వ్యక్తపరిచారు.



# పాడేరు జిల్లా కేంద్రంలో 1/70 చట్టానికి తూట్లు

ముడుపులు చెల్లించుకో బహులాంతస్తులు నిర్మించుకో రెవెన్యూ శాఖ వ్యవహార శైలి

పెట్రాగి పోతున్న బినామీ దారులు

అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయుటకు స్పర్శ లేని రెవెన్యూ యంత్రాంగం

మూటలతో మూతులు ముయిస్తున్న అక్రమ నిర్మాణా దారులు

విశాలాంధ్ర పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

అడవుల్లో ఆదివాసీలకే ఆస్తి హక్కు ఉండాలన్న నినాదంతో కేంద్ర ప్రభుత్వం ఐదో షెడ్యూల్లో చేర్చి తెచ్చిన 1/70 చట్టానికి కొందరు అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం, అంతరించి పోతున్న తెగలను కాపాడలనే లక్ష్యంతో కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఆదివాసీలకు రక్షణ కల్పించడం మాట అటుంచి గిరిజనేతరులకు మాత్రం కాసుల పంట పండిస్తోంది. పాడేరు పట్టణం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం కావడంతో ఇక్కడ గిరిజనేతరులు బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపడుతున్నారు.ఇది రేవిన్యూ అధికారులకు తెలిసిన అడ్డుకునే పరిస్థితి లేదు. మాకు రావాల్సిన మా నెల జీతాలు మాకు వస్తున్నాయి కదా ఏది ఏమైపోతే మాకేంటి అనే ధోరణిలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు.ఇక్కడ విశేషం ఏమిటంటే రెవెన్యూ శాఖకు సంబంధించి గిరిజనులే ఎక్కువమంది ఉండి కూడా స్పందించకపోవడం గమనార్హం.విలేకరులు రెవెన్యూ అధికారులకు ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు గిరిజనేతరులు చేపడుతున్నారని సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదంటే రెవెన్యూ అధికారులకు ముడుపులు ఎంత అందుంటుందోఅర్థమవుతుందని పలువురు అంటున్నారు.

గొందూరు, పాత బస్టాండ్, గుడివాడ నుండ్రు పుట్టు, లోచల పుట్టు ప్రాంతాలతోపాటు చింతల వీధి పంచాయతీలలో



విచ్చలవిడిగా గిరిజనేతరులు నిర్మాణాలు చేపడుతుంటే దానికి నిర్మాణ అనుమతులు, పంచాయతీ అప్రూవల్ లేకుండా జరుగుతున్న అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఐదవ షెడ్యూల్ ప్రాంతాన్ని కాపాడాల్సిన అధికారులే కళ్ళు కట్టుకొని ఉంటే ఇంకా ఎవరు కాపాడుతారని పలువురు మేధవులు పలు గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరో విశేషం ఏమిటంటే ఒకవైపు ప్రభుత్వ భూములు గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలను జారీ చేస్తుంటే అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టే గిరిజనేతరులకు బినామీలుగా సహకరిస్తున్నారు. గిరిజనేతరులలకు అమ్మకాలు సాగించి వారికి బినామీలుగా వ్యవహరిస్తున్నారు ఉద్యోగ ఉపాధ్యాయులతో పాటు రాజకీయ చోటామోటా నాయకులు పత్రిక విలేకరుల సైతం బినామీలుగా రాజ్య మేలుతున్నారు.గిరిజన హక్కులు చట్టాలు కాలరాస్తున్నారు. పాడేరు పట్టణంలో నిర్మాణాలు జరిగేవన్నీ కూడా శనివారాలు ఆదివారాలు మాత్రమే స్లాబులు నిర్మాణాలు చేపడుతున్నారు అయితే వీటన్నిటికీ సలహాలు సూచనలు రెవెన్యూ శాఖ అధికారులే ఇవ్వడం గమనార్హం. ఇప్పటికైనా గిరిజనేతరులు నిర్మాణాలు చేపడుతున్నటువంటి అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయాలని గతంలో ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసిన వ్యక్తులపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని పలు గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# రీసర్వే మరింత వేగవంతం కావాలి

సొంత ఇల్లు లేని పేదవారు ఉండరాదు

పిజిఆర్ఎస్ పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు





పాడేరు నిలగిరి వార్త ప్రతినిధి

రీసర్వే మరింత వేగవంతం కావాలని, సొంత ఇల్లు లేని పేదవారు ఉండరాదని సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు అధికారులకు స్పష్టం చేశారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణం, రికార్డుల క్రమబద్ధీకరణ, రీ సర్వే, పిజిఆర్ఎస్ తదితర అంశాలతో సహా కీలక కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు చేపడుతున్న రెవెన్యూ తదితర పనులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, మండల సర్వేయర్లు, సర్వే డీటీలు రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ల్యాండ్ పార్సెల్ మ్యాప్ (ఎల్ పి ఎమ్) సక్రమంగా ఉండాలని, సర్వేలో ప్రభుత్వ భూముల నిర్ధారణపై దృష్టి సారించాలని, సొంత ఇల్లు లేని పేదవారు ఉండరాదని తేల్చిచెప్పారు. ఈ విషయమై పలువురు తహసీల్దార్లు రీసర్వే నిర్వహణలో తలెత్తిన సమస్యలను వివరించగా, పలు సూచనలు చేస్తూ, దిశా నిర్దేశం చేశారు.పిజిఆర్ఎస్ లో వచ్చిన వినతుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్ లో ఉన్న గ్రీవెన్స్ పరిష్కారాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన గ్రీవెన్స్ పిటిషన్ లలో తిరస్కరించిన అన్ని పిటిషన్ లనూ ఆడిట్ చేసి, నాణ్యతతో కూడిన పరిష్కారం చూపించాలని, దరఖాస్తుదారునికి సరైన ఎండార్స్ మెంట్ ఇవ్వాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో సర్వే ట్రైనింగ్ అకాడమీ జె డి, ఎస్టిఎ సిహెచ్. వి ఎస్ ఎన్ కుమార్, సెంట్రల్ సర్వే ఆఫీస్ ఆర్డిడి, సిఎస్ఓ కేజియా కుమారి, డిప్యూటీ డైరెక్టర్ డిఎల్బిఎల్ కుమార్, ఐఓఎస్, ఎస్టిఎ ఎస్. నాగేశ్వర రావు ఉన్నారు.ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ,హాపాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్,ట్రైని కలెక్టర్ కె, సాహిత్, జిల్లా రెవిన్యూ అధికారి కె. పద్మలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.వి, ఎస్. లోకేశ్వరరావు అన్ని మండలాల తహసీల్దార్లు,రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి లక్ష్యం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామంలో శనివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు. ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ దిసభ్య కమిటీ కమిటీ సభ్యులు కంఠమని రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని , స్థానిక తెలుగుదేశం నాయకులతో కలిసిఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసినఅభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు వివరించారు అనంతరం కరపత్రం అందజేశారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులు ఆదేశించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే కూటమిప్రభుత్వ లక్ష్యమని తెలిపారు గ్రామంలో పారిశుద్ధ్యం, వీధి దీపాలు,మంచినీరు,డ్రైనేజీలు శుభ్రంగా ఉండేలా,



చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీవీ రంగారావు స్థానిక తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

వైసిపి మండల పార్టీ శ్రేణులు స్పష్టం.



దుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వైసిపి మండల పార్టీ శ్రేణులు స్పష్టం చేశారు. మండలం లోని గుంటసీమ,రంగేలిసింగి పంచాయితీలలో బాబు షూరిటీ, మోసం గ్యారంటీ ప్రచారాన్ని వైసీపీ మండల నాయకులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకు ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం అరకు ఎంపీ గుమ్మ తనుజరాణి ఆదేశాల మేరకు వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి .పరశురామ్ ఆధ్వర్యంలోఆయా పంచాయితీలలో వైసీపీ పార్టీ గ్రామ స్థాయి కమిటీ నియామకంలో భాగంగా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యవర్గ సభ్యులు ఎన్నికలు నిర్వహించారు. పార్టీ బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా గుంటసీమ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు లోప్రణాళిక ప్రకారం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించారు. క్యూర్ కోడ్ పోస్టర్స్ ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల్లో క్యూర్ కోడ్ స్కాన్ చేయించి కూటమి ప్రభుత్వం ఎన్నికలో సూపర్ సిక్స్ పేరిట ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా వారికి ఏడాది మొత్తంలో జరిగిన నష్టాన్ని వివరిస్తూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను నష్టాన్ని వివరిస్తూ రానున్న రోజుల్లో సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వానికి ఓటు ద్వారా ప్రజలు బుద్ధి చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు సూపర్ఎంపీపీ బాక సింహాచలంమండలం వైస్ఎంపీపీశెట్టి.ఆనందరావు, మండలం వైసీపీ ఉపాధ్యక్షుడు అగతంబిడి గణపతి రావు దుంబ్రిగుడ మండలం వైసీపీ కార్యదర్శి.మట్టంశంకర్ మండల వైసీపీ కార్యవర్గం సభ్యులు దామోదర్ మండలం వైసీపీ యువనాయకులు కమ్మిడి విజయదశమి లైగాండ తూటంగి సెగ్మెట్ ఎంపీటీసీ బురిడిరామారావు మండలం వైసీపీ ముఖ్య నాయకులు గుజ్జెల చిరంజీవి తుమ్మార్థ్ వంతలగురు మండలం సోషల్ మీడియా ప్రతినిధి వంతల లవకుశ స్థానిక పంచాయితీల వైసీపీ ముఖ్య నాయకులు చండాల్ సంజీవ్ ప్రేమ నందన్ సన్యాసి బాలాజీ రాంబాబు పంచాయితీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పంచాయితీ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి సొసైటీలు తోడ్పాటు



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి సహకార స్ఫూర్తితో ఏర్పాటైన సొసైటీలు రైతుల అభివృద్ధికి తోడ్పడతాయని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు రాగోలపల్లి సహకారసంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బ్యాంకు ఆవరణంలో శనివారం నిర్వహించారు. శాసనసభ్యులు. ముప్పిడి వెంకటేశ్వరరావు దిసభ్య కమిటీ సభ్యులు కంఠమని రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, సురపనేని చిన్ని, స్థానిక తెలుగుదేశం నాయకులు హాజరయ్యారు. సొసైటీ చైర్మన్గా గా అనపర్తి ప్రసాద్, సభ్యులుగా చలపాటి శివరామకృష్ణ, బాలం చంద్ర రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో సొసైటీలు అభివృద్ధి చెందాయని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పాటుపడుతున్నాయని రైతులకు ఎరువులు, విత్తనాలు, మందులు,వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై అందిస్తున్నామని ఈ సొసైటీ పై అవినీతి ఆరోపణలు ఉన్నాయని ప్రస్తుతం ఎంక్వేరీ జరుగుతుందని లావాదేవీలు మీద ఎంక్వేరీ అయిన తర్వాత ప్రభుత్వ పరంగా చర్యలు ఉంటాయని ఈ సొసైటీ కి దాదాపు 2400 మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారని సొసైటీ అధ్యక్ష పదవి పూల బంతి కాదని ముళ్ళ కిరీటం అని గత వైసిపి ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు రైతులకు సంచులు కూడా ఇవ్వలేదని ధాన్యం కొనుగోలు డబ్బులు కూడా సరిగా ఇవ్వలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు అండగా ఉందని ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే డబ్బును రైతులు అకౌంట్లో జమ చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల సత్యంద్ర, , ఆరికరేవుల సొసైటీ అధ్యక్షులు చావా శ్రీనివాస్ టీ.వీ రంగారావు, మండ గోవిందరాజు, కూచిపూడి గణపతి, కూచిపూడి లక్ష్మణరావు, దుగ్గిరాల శ్రీను తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 28న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు పురపాలక సంఘ కౌన్సిలర్ సాధారణ సమావేశం ఈనెల 28వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి తెలియజేశారు. పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలు చర్చిస్తామని కౌన్సిలర్స్ అందరూ తప్పనిసరిగా హాజరావాలని చైర్ పర్సన్ కోరారు.

## " ప్రభుత్వ అధికార దాహంతో అనేక వాగ్దానాలుచేసి ఆచరణలో పూర్తిగా విఫలమయ్యాయి"

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు**



**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: జూలై 26**

మునగాల:పాలక పార్టీల ప్రభుత్వాలు అధికార దాహంతో అనేక వాగ్దానాలు చేసి ఆచరణలో పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు అన్నారు. శనివారం మాధవరం సిపిఎం పార్టీ గ్రామశాఖసమావేశం దేశగాని వీరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అక్రమ సంపాదన వెలికి తీస్తామని సంవత్సరంకు ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అధికార%శీ% లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను నేడు పూర్తిగా కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చి వేస్తుందని అన్నారు.బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రైవేటుపరం చేసే వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి కంపెనీ వ్యవసాయ విధానాలు అమలు చేయాలని చూసింది ఈ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీలో 13 నెలల పాటు ఢిల్లీ నగరాన్ని దిగ్బంధనం చేస్తే మోడీ దిగివచ్చి వ్యవసాయ చట్టాలను అమలు చేయటం రద్దు పరిచారని అన్నారు ఇప్పటికైనా స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండలకమిటీ సభ్యులు బట్టు నాగయ్య, ఆరే రామ కృష్ణ రెడ్డి, శాఖాకార్యదర్శులు వీరబాబు, వీరస్వామి, శేఖర్ రెడ్డి, జానకిరెడ్డి నారాయణరెడ్డి సుందరయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని కోరిన గంధం సైదులు



**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: జూలై 26**

మునగాల మండల కేంద్రానికి వచ్చిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గారిని కలిసి మునగాల ప్రభుత్వ హాస్పిటల్లో ఒక డాక్టర్ తో పాటు ఫార్మసిస్టు ఇతర సిబ్బంది నియమించాలని అదేవిధంగా హాస్పటల్ 24 గంటల వైద్య సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఆస్పత్రిలో నెలకొన్న ఫర్నిచర్ సమస్యను కూడా పరిష్కరించాలని నేను కోరడం జరిగింది. సమస్యను విన్న కలెక్టర్ గారు వెంటనే పెన్ పహాడ్ లో పనిచేసే లేడీ డాక్టర్ స్రవంతి గారిని మునగాలకు కేటాయిస్తున్నట్లు చెప్పారు వెంటనే డ్యూటీలో జాయిన్ అయ్యే విధంగా చూడాలని డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. అదనంగా మరో ఫార్మసిస్టు ను కూడా రెండు మూడు రోజుల్లో ఏర్పాటు చేస్తామని ఫర్నిచర్ కూడా పూర్తిస్థాయిలో అందిస్తామని హామీ ఇచ్చారు అనంతరం మసీదు ఎదురుగా అసంపూర్తిగా ఉన్న సర్వీసు రోడ్డును పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, సామాజిక కార్యకర్త గంధం సైదులు, శుక్రవారం కోరడం జరిగింది. ఈ విషయమై ఎన్ హెచ్ ఎ ఐ ఆఫీసర్లతో మాట్లాడి అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గారు హామీ ఇచ్చారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్ కార్యవర్గ కార్యశాల సమావేశం



**మద్దిరాల నీలగిరి వార్త జూలై 27**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల స్థానిక సంస్థల జడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్ కార్యవర్గ కార్యాల సమావేశం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో శనివారం స్థానిక సంస్థల జెడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్ కార్యవర్గ కార్యశాల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు హాజరై మాట్లాడుతూ మద్దిరాల మండలంలోని స్థానిక ఎలక్షన్ గురించి దిశ నిర్దేశించడం జరిగింది మండల నాయకులు గ్రామాలలో కార్యకర్తలతో కలిసికట్టుగా పనిచేసిన పార్టీని బలోపేతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ భూతం సాగర్ మండల అధ్యక్షులు వడ్డానం కిరణ్ జిల్లా నాయకులు జలగం అచ్చయ్య గాడుదుల లింగయ్య మండల కన్వీనర్ విక్రమాచారి మండల ఓబిసి అధ్యక్షులు వల్లపు అశోక్ బీజేవైఎం అధ్యక్షులు బొమ్మర నరేష్ గౌడ్ ఎలిమినేటి రాము కొయ్యకూరు లింగరాజు ధనియాల శంభాయినాయుడు బిజెవైఎం జనరల్ సెక్రెటరీ కొంపెల్లి గంగాధర్ పొన్నం శేఖర్ భూతం మల్లయ్య మరియు బిజెపి బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**దేవరకొండ నీలగిరి వార్త**

భావి భారత ప్రధాని లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మండలంలోని మైనంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ లను స్థానిక మాజీ ఎంపీటీసీ యూవజన కాంగ్రెస్ నేతలు కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు విద్యార్థులకు నోట్ బుక్స్ లను అందించారు పాల్గొన్న మాజీ ఉప సర్పంచ్ వెంకట్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్య లక్ష్మీ.జగదీష్.పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్ . అంగన్వాడీ టీచర్ కమలమ్మ.గ్రామస్థులు లాల్లయ్య. సత్తయ్య. వీరయ్య. ఎల్లమ్మ. పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులకి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి





**అన్ని రకాల మందులు, టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉంచుకోవాలి**

**ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సీజనల్ వ్యాధులకి సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జి జి హెచ్ వైద్యులకి ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ ఆదేశించారు. సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ప్రత్యేక అధికారి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఫార్మసీ స్టోర్ నందు డయేరియా డ్రగ్స్, కుక్కలు, ఎలుకలు, పాములు కరిస్తే వేసే రేబిస్ లాంటి వాక్సిన్స్ ఉన్నాయా అని ప్రత్యేక అధికారి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.డ్రగ్స్ కావాలంటే ఎలా తెచ్చుకుంటారని అడగగా ఇంతకుముందు నల్గొండ నుంచి వచ్చేయని ఇటీవల సూర్యాపేట హాస్పిటల్ లో సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుండి ఏర్పాటు చేసారని అక్కడ నుండి తెచ్చుకుంటామని సిబ్బంది వివరించారు.

తదుపరి అత్యవసర వార్డు, ఫీవర్ వార్డు, మెడికల్ వార్డులకి వెళ్ళి పెషేంట్స్కి అందుతున్న చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి సీజనల్ వ్యాధులకి సంబందించిన ప్రత్యేక ఏర్పాట్లపై ఆర్ ఎం ఓ ప్రశాంతి ప్రత్యేక అధికారికి వివరించారు. టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఎం ఓ లు విజయ్, ప్రశాంతి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాస్ పై మోటివేషన్

**జెడ్ పి హెచ్ ఎస్ రామంతపూర్ పాఠశాలలో మోటివేషన్**

**తరగతి గది నుండే క్రమశిక్షణను అలవాడ్చుకోవాలి**

**ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలి**

**ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి రాణించాలి**

**మోటివేషన్ కల్పించిన లయన్స్ క్లబ్**







**దేవరకొండ నీలగిరి ప్రతినిధి**

ప్రతి విద్యార్థుల్లో దాగున్న ప్రతిభను వెలికి తీస్తూ ఉన్నత శిఖరాల వైపు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉపాధ్యాలేదని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. డిండి మండలంలోని రామంతపూర్ పాఠశాల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం యువ వికాస్ కార్యక్రమాల్లో భాగంగా మోటివేషన్ స్పీచ్ ను మోటివేటర్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ చే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ . రాము చౌహన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని తెలిపారు. కాలం విలువైనదని పోయిన కాలం తిరిగి రాదని, ప్రతి విద్యార్థి పద్ధతి ప్రకారం టైమ్ని ఉపయోగించుకొని క్రమ పద్ధతిలో నడుచుకోవాలని అన్నారు. విజయాలు ఊరికే రావని కష్టపడితే విజయం సొంతం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య , జెడ్ సి వనం శ్రీనివాసులు, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, నల్లగాసు సత్యనారాయణ ,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మంజుల రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మంజుల, రమాదేవి, స్వప్న, శేఖర్, లాల్ సింగ్ , బాబు, రాంబాబు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రదాత, మంచి మిత్రుని కోల్పోయాను

**పటేల్ ప్రభాకర్ రెడ్డి లేని లోటు తీరనిది**

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.**





**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

విద్యావేత్త,మానవతావాది చదవాలని తపన ఉన్నా,ఆర్థిక పరిస్థితుల వల్ల చదవ లేనివారికి చదువు నేర్పి విద్యను అందించిన మహోన్నతమైన వ్యక్తి పటేల్ ప్రభాకర్ రెడ్డి అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కొనియాడారు.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో స్కూలు వద్ద పటేల్ ప్రభాకర్ రెడ్డి మృతదేహానికి పూల దండ వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం శీతల రోషపతి మాట్లాడుతూ చైతన్య గ్రామర్ స్కూల్ స్థాపించి 40 సంవత్సరాలు పైగానే విద్య సంస్థ నడిపిన ప్రభాకర్ రెడ్డి అనారోగ్యంతో హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో గురువారం మృతి చెందారు.శనివారం హుజూర్ నగర్ పట్టణం లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పటేల్ ప్రభాకర్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించేందుకు ఉంచారని,పిదప కోదాడ లోని వారి సొంత గృహం వద్దకు తీసుకెళ్లి దహన సంస్కారాలు పూర్తయినట్లు తెలిపారు రోషపతి.

పటేల్ ప్రభాకర్ రెడ్డి తన ద్వారా కార్మిక కుటుంబాల పిల్లలు ఆర్థికంగా లేకపోయినా చదువుకోవాలని తపన ఉన్నవారికి నామమాత్రం పీజు తీసుకొని చదువు నేర్పిన వ్యక్తి అని,ఆ రకంగా చదువుకొని ఎదిగిన విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్ళటం జరిగిందని అన్నారు. నేడు వారి వద్ద విద్యను అభ్యసించిన శిష్యులు ఉన్నత స్థాయిలో ఉండి దుఃఖాన్ని ఆపుకోలేక పోతున్నారని,గురువు ఆశయాలు నెరవేర్చాలని అనుకున్నారని, ఒక మంచి కోల్పోయానని ఆయన లేని లోటు తీరనిదని రోషపతి అన్నారు.

ఈ కార్యక్రమంలో పటేల్ ప్రభాకర్ రెడ్డి భార్య,కుమారుడు, కూతురు, మనవళ్లు మనవరాలు,మెరెడ్డి దామోదర్ రెడ్డి, ఎల్లారెడ్డి,మాజీ ఎంపీపీ సౌరరెడ్డి మదన్ గోపాల్,పట్టణ ప్రముఖులు,వివిధ పార్టీ నాయకులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## కాంగ్రెస్ ఫ్లెక్సీలు చింపడం పిరికిపంద చర్య

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నామని జగన్నాథం తీవ్ర ఖండన**

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 26:**



గట్టుప్పల్ మండల కేంద్రంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి వస్తున్న ఎమ్మెల్యేకు స్వాగతంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చింపి వేయడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాత్రికి రాత్రి దొంగల్లా ఫ్లెక్సీలు చింపడం పిరికిపంద చర్య అన్నారు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి కొందరు తట్టుకోలేక ఈ విధంగా అసహనంగా ప్రవర్తిస్తున్నారు. ఇది నిందనీయమైన వ్యవహారం. ఇలాంటి చర్యలను గట్టిగా ఖండిస్తున్నాం," అని ఆయన పేర్కొన్నారు.ఈ చర్యకు సంబంధించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు, అధికారులను కోరతామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పార్టీకి తన అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు ఉంటుందని, వాటిపై అప్రజాస్వామికంగా దాడులకు దిగడం తగదని స్పష్టం చేశారు.మా కార్యకర్తలు శాంతియుతంగా, చట్టబద్ధంగా వ్యవహరిస్తున్నారు. కానీ వారిపై నిరాధారంగా నిందలు మోపితే మాత్రం ఊరుకోం," అని నామని జగన్నాథం హెచ్చరించారు ఈ సమావేశం లో చెరిపల్లి సత్తయ్య,రావుల పర్వతాలు నామని.బుచ్చయ్య, మోదుగు బాలిరెడ్డి, భీమనపల్లి మల్లేష్, చెరిపల్లి ఆంజనేయులు, పగిల్ల యాదయ్య, పగిల్ల శంకరయ్య,,కర్నాటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**మద్దిరాల నీలగిరి వార్త జూలై 27**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం శంకుస్థాపన చేయడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలల గ్రామంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) భవనం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల విలువ143 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి తాసిల్దార్ ఆఏషా పర్వీన ఏ ఒ కత్రినా బేగం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు తుంగతుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ మాజీ సర్పంచ్ కొమ్ము వెంకన్న మండల నాయకులు చామకూరి శ్రీనివాస్ పాక అమృతం మల్లు దండెంపెల్లి ఉమేష్ బత్తుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి తహసీల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**నీలగిరి వార్త/జులై 26/నల్గొండ జిల్లా ప్రతినిధి/శంకర్**

నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి తాసిల్దార్ కార్యాలయం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలో ఉన్నటువంటి రికార్డ్ గది, కంప్యూటర్ గది అన్ని గదులను పరిశీలించడం జరిగినది. తాసిల్దార్ కార్యాలయానికి ప్రహరీ గోడ లేనందున కార్యాలయం, చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట వేములపల్లి తాసిల్దార్ బి .హేమలత, నాయబ్ తహసిల్దార్ జి. కోటేశ్వరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ స్పందన, కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి ప్రాథమిక సహకార సంఘంను సందర్శించిన మార్క్ఫెడ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**నీలగిరి వార్త/ జూలై 26 / నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్**

నల్గొండ జిల్లా సందర్శణలో భాగంగా" మార్క్ఫెడ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ "శ్రీనివాస్ రెడ్డి పిఎసిఎస్ వేములపల్లి సంఘమును సందర్శించి ఎరువుల అమ్మకాలకు సంబందించిన రికార్డు పరిశీలించి, గోడౌన్లో సరుకు నిల్వలు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు జడ రాములు యాదవ్ , జిల్లా సహకారఅధికారి పత్యా నాయక్ , జిల్లా వ్యవసాయఅ ధికారి శ్రవణ్ కుమార్ , సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణ , మండల వ్యవసాయ అధికారి కిషోర్ , మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ జ్యోతి , మార్కెటింగ్ ఇంచార్జి స్వామి , ఏఈఓ నితిన్ సంఘ కార్యదర్శి బి.రవీంద్ర రావు మరియు సిబ్బంది రాజు, యువన్, గంజి యాదగిరి, వి.గిరి, సూరి పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు జరిగినప్పుడు అధైర్య పడకండి

**అండగా మేముంటాం సిఐ రాజారెడ్డి**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**



ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలు జరిగినప్పుడు భయపడాల్సిన అవసరం లేదని బాధితులు 1930కి ఫోన్ చేయాలని ఫోన్ చేస్తే బాధితుని అమౌంట్ ను స్తంభింపజేసి బాధితులకు అందచేయడం జరుగుతుందని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైబర్ నేరాలపై కఠినమైన చర్యలు కఠినమైన చట్టాలు కూడా తీసుకవచ్చాయి అని. సైబర్ నేరాలు జరిగినప్పుడు మమ్మల్ని సంప్రదించండి అని తెలియజేశారు.

## వీర జవాన్ మాడిశెట్టి సతీష్‌కు ఘన నివాళి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా వీర మరణం పొందిన వీరజవాన్ మాడిశెట్టి సతీష్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. ఈ నివాళుల కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి వంచనగిరి రాజ్ కుమార్, స బిజెపి నాయకులు మాచర్ల చిన్నారావు, రాయబారం కుమారస్వామి, కారంపొడి ఉమేష్, బోడకుంట్ల శివకుమార్, తాటిపాముల శరత్, చెరుకు శ్రీనివాస్, రఘునాథ్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## "యువత దేశభక్తి జాతీయ భావం కలిగి ఉండాలి".

**కోడి మాల శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కార్గిల్ విజయ దివస్ సందర్భంగా ఏవివి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్గిల్లో పాకిస్తాన్తో జరిగిన యుద్ధంలో అమరులైన జవానులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ విజయంలో కీలక పాత్ర పోషించిన జవాన్లకు వందనాలు తెలియజేస్తూ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ భుజంధర్ రెడ్డి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ 1999లో మేలో జరిగిన లడక్ లోని కార్గిల్ సెక్టార్లో పాకిస్తాన్ ఆర్మీ ఉగ్రవాదుల వేషంలో ఇండియాలో చొరబడి సియాచిన్ గ్లేసియార్లో నాలుగు ప్రాంతాలను కైవశం చేసుకొని మన సైనికులపై దాడి చేసిన సందర్భంగా 537 మంది జవానులు మరణించారు మరియు సుమారు 1500 జవానులు గాయాల పాలు అవడం జరిగింది, అయినా కానీ మన వీర సైనికులు అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించి మైనస్ సెంటీగ్రేడ్ లో ఉన్న మంచుకొండల్లో యుద్ధం చేసి పాకిస్థాన్ సైనికులను తరిమి కొట్టి విజయం సాధించారు ,కావున యువత దేశభక్తి సైన్యానికి ఎప్పుడు రుణపడి ఉండాలని సైనికుల సేవలను కొనియాడారు. అలాగే ఎన్ఎస్ఎస్ అధికారి కొడిమాల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నేటి విద్యార్థుల్లో జాతీయత ,దేశభక్తి, సమాజం పట్ల ప్రేమ,మానవత్వం విలువలు తగ్గుతున్నాయని కావున ప్రతి ఒక్కరూ తనతో పాటు దేశాన్ని సమాజాన్ని ప్రేమించాలని ముందు దేశం తర్వాతే అన్ని అనే సిద్ధాంతంతో భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలని ఈ కార్గిల్ పై విజయాన్ని "విజయ దివస్ "గా భారత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. అనంతరం విద్యార్థులచే దేశం పట్ల ,సమాజం పట్ల భారతదేశ అభివృద్ధికి పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ వి శ్రీధర్, ఎస్ సంజీవ సీనియర్ వాలంటీర్లు దేవి శ్రీ ప్రసాద్, క్రాంతి ,రాజ్ కుమార్, సాత్విక్, సాకేత్, చిరంజీవి, సాయి హర్షిత్ ,మనమిత ,నవ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం పంపిణీ




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం రోటరీక్లబ్ వరంగల్ సెంట్రల్ 3150 ఆధ్వర్యంలో వరంగల్ సికేం హాస్పిటల్ నందు ప్రోటీన్ పౌడర్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం ఋ రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు మదూరు గణేష్ సెక్రటరీ పొన్న హరినాథ్ కోశాధికారి బండారు కుమారస్వామి సభ్యుల సికేం దవాఖాన ఆర్ఎంఓ మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహారం లోపంతో ఉన్న వందల మంది గర్భిణీ స్త్రీలకు చస్త్రచికిత్స చేసుకున్న మహిళలకు ఉచితంగా ప్రోటీన్ పౌడర్ పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినారు రోటరీ క్లబ్ సర్వీస్ లో భాగంగా అలాగే %=మీా% గారు అడిగిన వెంటనే 180 లీటర్ల ఐదు డస్ట్ %ఎఱఅం% హాస్పిటల్ నందు పరిశుభ్రత లో భాగంగా %శీజూ% ఆవరణలో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వరంగల్ 3150 స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు %=అ% బేతి అశోక్ బాబు,జూలూరి కృష్ణమూర్తి ,పోరండ్ల రత్నాకర్ ,మొగిలి చంద్రమౌళి, కిరణ్ కుమార్ ,కోడం రాజేందర్ ,రమేష్ , చీర తిలక్ ,సతీష్ కుమార్ ,డ్యూటీ డాక్టర్లు ,సిబ్బంది ,పోలీసు వారు ,మెడికల్ షాప్ యజమాని యాదగిరి ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు రోటరీ క్లబ్ వరంగల్ అధ్యక్షులకు సేవ సంస్థ సభ్యులకు %=ఎశీ% మురళి కృతజ్ఞతలు తెలిపినారు.


## బీజేవైఎం ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా శనివారం వరంగల్ జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదానం వరకు నిర్వహించిన కాగడాల ర్యాలీలో యువత నగర ప్రముఖులతో కలిసి పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. వారు మాట్లాడుతూ కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా కాగడా ప్రదర్శన చేయడం జరిగింది. ఆనాడు పిరికిపంద పాకిస్తాన్ గుంట నక్క చర్యను భారత ఆర్మీ దీటుగా జవాబిస్తూ కార్గిల్లో విజయదుందుభి మోగించి భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని ఈరోజుకి 26 సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో ఆ యొక్క భీకర యుద్ధంలో అసువులు బాసిన భారత జవాన్లకు నివాళులర్పిస్తూ వరంగల్ చౌరస్తా నుంచి పోచమ్మ మైదానం సర్కిల్ వరకు భారీ కాగడ ప్రదర్శన చేస్తూ ప్రతి ఒక్క జవాను కు నివాళులర్పించడం జరిగింది.

## వైభవంగా పవిత్రోత్సవాలకు అంకురార్పణ





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జై శ్రీమన్నారాయణ, శ్రీ బాలా నగర వేంకటేశ్వర స్వామివారి దేవాలయం, రామన్న పేట, వరంగల్ నందు నేటి నుండి 28-07-2025 వరకు " పవిత్రోత్సవాలు " వైభవంగా పవిత్రోత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో జరగనున్నాయని శని వారం ఉదయం 9-00 గంటలకు అంకురార్పణ తో ప్రారంభమై స్వామి వారి మూల మంత్ర హవనం, స్వామి వారిని, అమ్మవారిని, రామానుజుల వారిని ఆలయం లోని ఉప దేవతలను ఆలయం నకు పవిత్ర ఆరోపణలు జరిపించారు తర్వాత తీర్థ ప్రసాద గోష్ఠితో ఉదయం కార్య క్రమము. సాయంత్రం 6-00 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామ సామూహిక పారాయణం మూలమంత్ర హవన పూర్ణాహుతి తీర్థ ప్రసాద గోష్ఠి తో నేటి కార్యక్రమములు అంత్యంత వైభవంగా జరిగాయి. ముఖ్యముగా శ్రావణ మాసం మొదటి శనివారం సందర్భంగా ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఉచిత లడ్డూ ప్రసాదం స్వీకరించారని ఆలయ ఈ.ఓ, ఎలపాటి రత్నాకర్ రెడ్డి, చైర్మన్ పరాశరం శ్రీనివాస చార్యులు తెలిపారు ఈ కార్యక్రమము లో ఆలయ లోని వివిధ సేవా సమితుల సభ్యులు పాల్గొన్నారు.

27-07-2025 రోజున మూల మంత్ర హవనం నిత్య కార్యక్రమాలు 28-07-2025 శ్రీ గోదా అమ్మవారి తిరు నక్షత్రం (జన్మ దినము) ఉదయం 108 కళాశాల తో స్వామి వారికి అమ్మవారికి రామానుజులకు స్నపనం (అభిషేకం) సాయంత్రం 6-00 గంటల నుండి మహిళ లచే సామూహిక కుంకుమ పూజలను నిర్వహిస్తారు. కుంకుమపూజలకు కావలసిన సామాగ్రి సేవాసమితి నిర్వాహకులు ఏర్పాటు చేస్తారు కావున మహిళా భక్తులు అమ్మవారి పూజలో పాల్గొన గలరు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు**

**దుబ్బ శ్రీనివాస్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలో కాశిబుగ్గ ప్రాంతంలో వివేకానంద కాలనీలో డివిఆర్ ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్కీం ఫర్ కెపాసిటీ బిల్డింగ్ ఇన్ టెక్స్టైల్ సెక్టార్ సౌజన్యంతో మహిళలకు. ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ కొబ్బరి కాయకొట్టి ప్రారంభించారు వారు మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన స్కూల్ డెవలప్మెంట్ స్కీమును అందరూ వినియోగించుకోవాలని ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని ఈ కుట్టి శిక్షణ నేర్చుకుని ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పదాలను పొంది వారి కుటుంబ పోషణకు ఉపయోగించుకోవాలని వారన్నారు ఈ శిక్షణ 45 రోజుల పాటు కొనసాగుతుందని బ్యాచ్ వరంగల్ నగరంలో ఐదు కేంద్రాల్లో ఏర్పాటు చేయడమైనది భవిష్యత్తులో కూడా అనేక కేంద్రాలు ఏర్పాటు చేసి కూడా ఈ జిల్లాల్లో ఉపాధి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కల్పిస్తామని డివిఆర్ సంస్థ సెంట్రల్ గవర్నమెంట్ స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ కోఆర్డినేటర్ అనూష ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కళావతి ఆర్గాన్స్ సెక్రటరీ సంపూర్ణ ధనలక్ష్మి సెంటర్ ట్రైనర్ చిప్ప సరిత స్వరూప తో పాటు ఉపాధి శిక్షణ పొందేవాళ్ళు 30 మంది మహిళలు పాల్గొన్నారు.

## మోదీ పాలన దేశానికి ప్రమాదకరం

**- సీపీఐ ఎం కేంద్ర కమిటీ సభ్యుడు**

**తమ్మినేని వీరభద్రం**




ఖమ్మంనీలగిరి వార్తా బ్యూరో జూలై 26:

మోదీ పాలన దేశానికి ప్రమాదకరమని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం నగరంలోని సుందరయ్య భవన్ నందు జరిగిన ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని విమర్శించారు. మోదీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల పాలనలో ఆర్థిక రంగంలో సంస్కరణలను వేగవంతం చేశారని, ముఖ్యంగా రైల్వే, రక్షణ, విద్య, వైద్య, బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారని చెప్పారు. కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను ప్రభుత్వం కాలరాసిందన్నారు. బీజేపీ మతతత్వాన్ని కార్పొరేట్ శక్తులు కూడా సమర్థిస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. మైనారిటీల పై బీజేపీ దాడి చేస్తుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో మైనా తెలిపిన దాడులు చేస్తూ, పౌరసత్వం నిరూపించుకోవాలని చెప్తున్నారన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని బీజేపీ చూస్తున్నదన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావాలని చూస్తుందని,,, మనవాద సిద్ధాంతాలు అమలు చేస్తారన్నారు. వారి సిద్ధాంతం ప్రకారం దేశంలో ఇతర మతాలను రెండవ తరగతి పౌరులుగా గుర్తిస్తున్నారని అన్నారు. వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్మించాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్త కులగణనను వ్యతిరేకిస్తుంది. కానీ కులగణనకు, రిజర్వేషన్లకు అనుకూలంగా రాష్ట్రంలో బిజెపి నాయకులు మాట్లాడుతున్నారు. బిజెపి మంత్రులు ద్వంద్వ వైఖరితో మాట్లాడుతుండతున్నారన్నారు. దేశంలో ప్రభుత్వ రంగాలను పూర్తిగా అంబానీ, అదానీ లకు తాకట్టు పెడుతున్నారు అని విమర్శించారు

ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు,ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ విష్ణువర్ధన్, బండా రమేష్, ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, షేక్ మీరా సాహెబ్, దొంగల తిరుపతిరావు, మండల కార్యదర్శి భూక్య శ్రీనివాస్, నాగుల మీరా, బత్తిని ఉపేందర్, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ , పత్తిపకా నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారుతాగిఉన్నారా లేదా అని పరీక్షిం చాలని ఆమె కోరారు, ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమా దాలకు గురై మరణిస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత తెలిపారు.

## శ్రీ పోచమ్మ దేవాలయంలో తొలి బోనం సమర్పించనున్న కుమ్మరి కులస్తులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

27వ డివిజన్లోని శ్రీ పోచమ్మ దేవాలయం స్టేషన్ రోడ్డు , అబ్బాని కుంట నల్ల పోచమ్మ ఆలయాల్లో ఈనెల 30-07-2025 బుధ వారం రోజున కుమ్మరి కులస్తులచే తొలి బోనం సమర్పించనున్నారు ,ఇట్టి బోనాల ఉత్సవాలకు ఆహ్వానిక పత్రికను స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ,పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ లకు అందజేశారు ,కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎంతో వైభవంగా నిర్వహించుకునే శ్రావణమాస బోనాలు సందర్భంగా అన్ని దేవాలయాలకు మన ప్రియతమ నాయకులు మంత్రి వర్యులు కొండ సురేఖ మురళీధర్ రావు ఆదేశానుసారం కార్పొరేషన్ వారు ప్రతి దేవాలయం కు రంగు వేయడం, విద్యుత్ దీపాలను అమర్చడంతో పాటు నీటి సౌకర్యం, క్యూలైన్లు, నిర్మాణ మరమ్మతులు చేయించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు, ఓరుగంటి చరణ్,ఓరుగంటి చిరంజీవి,ఓరుగంటి కుమార్ ,ఉపేందర్, వీరలక్ష్మి, మల్లికార్జున్ ,సాగర్, బజరంగ్ ,తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన అదనపు కలెక్టర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ)ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి శనివారం సందర్శించారు. విద్యాలయంలోని స్టోర్ రూమ్ లోని నిత్యావసరాలను పరిశీలించారు. డైనింగ్ హాలులో విద్యార్థినులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు ఆహార పదార్థాలను అందించాలని పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.

ఈ సందర్భంగా ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూ.5 లక్షలు

**వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి.**

**ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్.**

**వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు.**

**రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ ,వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే నెల 15వ తేదీలోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్దిదారుల ఎంపికను వెంటనే చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వమే లబ్దిదారులకు 5 లక్షల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నాకూడా వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇసుక, చెల్లింపులు, లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రావణ మాసం మొదలైన నేపథ్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఫిర్యాదులు, సందేహాలు, సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్యాలయంలో త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేస్తామని తెలపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం శాసనసభ్యులను భాగస్వామ్యం చేసి ప్రతి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం నాడు వరంగల్ నగర అభివృద్ధిపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్‌రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పని చేస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డి.పి.ఆర్. టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని రెండు రోజుల క్రితం 205 కోట్ల రూపాయిలను విడుదల చేయడం జరిగిందని ఈ భూ సేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి అక్కడ రాజీవ్ గాంధీ టౌన్ షిప్‌లో ఆర్ %డ% ఆర్ ప్యాకేజీ కింద 1398 మంది లబ్దిదారులను గుర్తించి 863 ప్లాట్‌లు కేటాయించడం జరిగిందని తెలపారు.

ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయిక్, శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, , శ్రీ కె.నాగరాజు, శ్రీ గండ్ర సత్యనారాయణ, నాయని రాజేందర్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, అంజిరెడ్డి, బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి వివిధ శాఖలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## మాచారెడ్డి జై గౌడ ఉద్యమం మండల అధ్యక్షునిగా బొంబోతుల సురేష్ గౌడ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:




మాచారెడ్డి మండల జై గౌడ ఉద్యమం అధ్యక్షునిగా బొంబోతుల సురేష్ గౌడ్ ను నియమించారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం జరిగిన సమావేశంలో జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల మురళి గౌడ్ నియామక పత్రం అందజేశారు. గౌడ కులస్తుల సమస్యల సాధన కోసం కృషి చేయాలన్నారు. తనపై నమ్మకం ఉంచి మాచారెడ్డి జై గోడ ఉద్యమం మండల అధ్యక్షునిగా నియమించినందుకు జై గౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూడి రామారావు గౌడ్ కి మరియు జిల్లా అధ్యక్షులు రంగోల్ల మురళి గౌడ్ ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ లకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా నాయకులు ఇందూరి సిద్ధా గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భగవంతరావునగర్ 27 వార్డ్ లో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం

### మున్సిపాల్ 27 వార్డ్ ఆఫీసర్ దేవేంద్ర



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం భగవంతరావునగర్ లో ఇంటి ఇంటికి వెళ్లి డ్రైడే ఫ్రైడే నిర్వహించరు అందులో భాగంగా వార్డ్ ఆఫీసర్ దేవేంద్ర మాట్లాడుతూ ప్రతి వారంలో మంగళవారము శుక్రవారం ప్రతి రోడ్డులో ఒక వారంలో కొన్ని ఇండ్లు విజిట్ చేసుకుంటూ దోమల వల్ల మరేలియా డెంగ్యూ వ్యాధులు వస్తున్నాయి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చెప్పడం జరుగుతుంది మరియు ఇప్పుడు వర్షాకాలం కాబట్టి వర్షాకాలంలో వర్షం పడటం వల్ల వాటర్ నిల్వ ఉండి గోలం లో డ్రంబులల్లో కొబ్బరి చిప్పలో కుండలు బిందెలలో నీళ్లు నిలువ ఉండి దోమలు తయారై అవి మనకు కుట్టడం వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది బ్లీచింగ్ చేసుకోవాలి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటానే మన ఆరోగ్యం బాగుంటుందని చెప్పడం జరుగుతుంది డెంగ్యూ వ్యాధి వస్తె మందు లేదు కాబట్టి జ్వరం వస్తె హాస్పిటల్ కి వెళ్లి టెస్ట్ చెపించాలి అజాగ్రత్తగా ఉండకూడదు అని చెప్పడం జరుగుతుంది అని తెలిపారు ఇచ్చటఆశా వర్కర్ మంజుల వాటర్ మ్యాన్ పెంట శంకర్ ఏఎన్ఏం లలిత తదితరులు ఉన్నారు.

## స్కై స్కూల్‌లో కార్గిల్ విజయ దివాస్




నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దేశ సరిహద్దులు దాటిన శత్రు సైన్యాన్ని మట్టుపెట్టి యావత్ భారతావనికి భద్రత కల్పించిన వీర సైనికుల సేవలు చిరస్మరణీయమని విద్యార్థులు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. వేములవాడ పట్టణం సాయినగర్ లోని స్కై స్కూల్లో కార్గిల్ విజయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కార్గిల్ యుద్ధం అందులో భారత దేశ సైనికులు సాధించిన విజయాన్ని వివరించారు. 1999లో పాకిస్తాన్ కాశ్మీర్ ప్రాంతాన్ని ఆక్రమించడానికి చేసిన కుట్రను తిప్పికొట్టేందుకు భారత సైన్యం దాదాపు 60 రోజులు వీర పోరాటం చేసిందని విద్యార్థులకు వివరించారు ఇందులో దాదాపు 4,000 మంది పాకిస్తాన్ సైనికులు మట్టి పెట్టిన భారత సైన్యం కొంత మంది సైనికులను కోల్పోయినప్పటికీ జూలై 26న పాకిస్తాన్ పై విజయం సాధించింది. దీనిని అప్పటి ప్రధాని వాజ్ పేయి అధికారికంగా వెల్లడించడంతో ప్రతి ఏడాది జులై 26ను కార్గిల్ విద్యార్థి దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. భారత వీర పోరాటాన్ని జిల్లాలోని ప్రజలకు విద్యార్థులు తెలియ పరిచేందుకు సిరిసిల్లలోని కార్గిల్ లేక్ వద్ద యుద్ధ ఏర్పాటు చేశారని దీనిని సందర్శించి దేశంలో సైనికులు చేస్తున్న విరోచిత పోరాటాలను తెలుసుకొని దేశం కోసం పౌరులు పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జమున ఉపాధ్యాయులు మమత స్రవంతి అర్చన దీపిక అంజలి శ్రీ హేమకళ చంద్రకళ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులో పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్: రజిత వెంకట్రామిరెడ్డి



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం లోని మల్లేపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకట్రామిరెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట్రాంరెడ్డి పలువురు యువ నాయకులు పాల్గొన్నారు.

## గర్గుల్ రామారెడ్డి రహదారి నిలిపివేత గంగమ్మ వాగుపై వంతెన నిర్మాణం వద్ద నీటి ప్రవాహం పెరుగుదల



ప్రజలకు ఇబ్బందిగా మారిన గంగమ్మ వాగు..



నీలగిరి వార్త ,కామారెడ్డి జిల్లా, జూలై 26:

కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మరియు గర్గుల్ గ్రామాలను కలిపే ప్రధాన రహదారిలో గంగమ్మ వాగుపై వంతెన నిర్మాణం కొనసాగుతోంది. ఈ వంతెన పూర్తికాకపోవడంతో వాహనాలు తాత్కాలిక డైవర్షన్ రోడ్డుపై ప్రయాణిస్తునాయి. అయితే కురుస్తున్న వర్షాల వల్ల వాగులో నీటి ప్రవాహం తీవ్రమవడంతో ఈ మార్గంకూడాప్రమాదకరంగా మారింది. నీటి ఉధృతి పెరగడం వల్ల ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు డైవర్షన్ రోడ్డుపై ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేశారు. ప్రజలు అనవసరంగా ఈ మార్గంలో ప్రయాణించవద్దని, అత్యవసర ప్రయాణాల కోసం మాత్రమే వేరే మార్గాలను వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

ప్రస్తుతం పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు, వంతెన నిర్మాణాన్ని అత్యంత వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే పనులు వేగవంతం చేయాలని చర్యలు చేపట్టారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో, మరోవైపు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరం.వంతెన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం," అని ఆర్అండ్‌బీ శాఖ అధికారులు తెలిపారు.

## బోరు బావి భూమి పూజ కార్యక్రమం

### బిజెపి వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నిధులతో బిజెపి వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో నూకలమర్రి గ్రామంలో బోరు బావి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు వచ్చే నిధులలో 80% కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నుండి వస్తున్నాయని గుర్తు చేశారు. అంతేగాక తన పార్లమెంట్ పరిధిలోని పేద విద్యార్థుల కళ సైకిల్ ఉచితంగా అందిస్తూ వారికి విద్యను మరింత చేరువ చేస్తున్న సంజయ్ కి నిధుల మంజూరుకి సహకరించిన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపికి అసెంబ్లీ ఇన్చార్జ్ చేన్నమనేని వికాస్ రావుకి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వికాస్ అన్న నాయకత్వంలో రూరల్ మండలం అభివృద్ధి పథంలో నడుస్తుంది తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ మల్లేశం మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శి వనపర్తి పరశురాములు ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ లింగంపల్లి కుంటయ్య నూకలమర్రి గ్రామ బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్ జంగం నరేష్ సీనియర్ నాయకులు బూరుగు లక్ష్మణ్ జంగం వంశీ ఉప్పుల గౌతమ్ సామోజు గౌతమ్ లింగంపల్లి అనిల్ కొత్తపెల్లి గంగాచారి కొత్తపెల్లి గంగాధర్ సుల్తాన్ శేఖర్ శ్రీరామోజు శివ సోమినేని మహేష్ సోమినేని అరవింద్ నాగుల ప్రసాద్ గుగ్గిళ్ళ ప్రశాంత్ కైరా వెంకటేష్ సుధాకర్ రాజు అనిల్ సాయి కృష్ణ ప్రభాకర్ చుక్కయ్య నూకలమర్రి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయాలి

### పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు..



వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఎన్ ఆర్....

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ పై కామారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు పిసిసి అధ్యక్షుల ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి పై కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు మరియు ఐరేని సందీప్ ఆధ్వర్యంలో ఫిర్యాదు ఈ సందర్భంగా మాట్లాడుతూ మతి తప్పి ఎవరియో మన్ననలు పొందాలని నీచపు ఆరోపణలు కాదు,సాక్ష్యాలతో ఆధారాలు చూపెట్టు మహిళలను అడ్డుపెట్టుకొని గెలిచిన కౌశిక్ రెడ్డి అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం సిగ్గు చేటు. ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బీఆర్ఎస్ నాయకులే వారు జైలుకు వెళ్లే



సమయం దగ్గరకు వచ్చిందని రివర్స్ గేమ్ నీతో మొదలుపెట్టారు.హుజూరాబాద్ లో ఎమ్మెల్యే పదవి వదిలేసి హైదరాబాద్ లో కెసిఆర్ కుటుంబానికి వాచ్ మెన్ పని చేస్తున్నావా?ఆరోపణలు కాదు ఆధారాలు చూపెట్టాలని ఇప్పటికే చాలాసార్లు చెప్పామని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే నిన్ను బయట తిరగనివ్వం. హద్దులు దాటి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని, ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని, అన్నారు .వార్తల్లో తన పేరు ఉండటం కోసం ఇంటివాళ్ళను కూడా ఫోన్ టాపింగ్ లోకి లాగడం కౌశిక్ రెడ్డి నీచ చరిత్రకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని,బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేని ఎడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీను, పంపరి లక్ష్మణ్ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పుట్నాల శ్రీను, రాజా గౌడ్, మాజీ కౌన్సిలర్లు జమీల్, కన్నయ్య, తేజపు ప్రసాద్, బట్టు మోహన్, లడ్డు, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, గంప ప్రసాద్, కడెం ప్రవీణ్ సబ్బని శంకర్, సర్వర్ కిరణ్, జమీల్, అనిల్, లక్కపత్ని గంగాధర్, శ్రీధర్, సోఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "గత సంవత్సరం కామారెడ్డి జిల్లా రక్తదాన రంగంలో రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందింది. ఈ ఏడాది కూడా పేద మరియు అవసరమైన వారికి అత్యవసర సమయంలో రక్తాన్ని అందించేందుకు శాఖల మధ్య సమన్వయంతో మరింత బలోపేతంగా ఈ కార్యక్రమాలు జరగాలి," అని తెలిపారు.రక్తదాన శిబిరాన్ని పురస్కరించుకుని, గవర్నర్ అవార్డు పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ శాఖల అధికారులను సన్మానించి, మమెంటోలు అందజేశారు.కలెక్టర్ ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం. రాజన్న ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి నెల రెండు లేదా మూడు రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ శాఖలు ముందుకొచ్చి సహకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి దయానంద్, గ్రౌండ్ వాటర్ శాఖ సతీష్ యాదవ్,బీసీ వెల్ఫేర్ అధికారి షకీల్, చక్రధర్, డీఎస్సీఓ. వెంకటేష్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం. రాజన్న,కార్యదర్శి బి. రఘు కుమార్,కరస్పాండెంట్ డాక్టర్ పీ వి నరసింహం,డిసీఓ శ్రీలత పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు మృతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిప్పిరి ఆంజనేయులు శుక్రవారం మధ్యాహ్నం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన భౌతిక కాయం పార్టీ కార్యకర్తలు నాయకులు సందర్శించేందుకు శనివారం నాడు భారీ సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంకే ముజీబుద్దిన్ శనివారం ఉదయం ఆయన స్వగృహంలో పార్థీవ దేహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గంప గోవర్ధన్ తో పాటు ఎంకే ముజీవుద్దిన్ ఇంకురి రామ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మోహన్ రెడ్డిగేరిగంటి లక్ష్మీనారాయణ, గైని శ్రీనివాస్ గౌడ్, కుంభాల రవి యాదవ్, అరికెల ప్రభాకర్ యాదవ్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే రమణారెడ్డి

### సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే..



కామారెడ్డి పట్టణం 22 వ వార్డు పరిధిలో గల డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశీలించిన కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.కామారెడ్డి పట్టణ పర్యటనలో భాగంగా 22 వార్డులో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసరాలను పరిశీలించి అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.డ్రైనేజీ, త్రాగు నీరు, రోడ్డు, పారిశుధ్యం వంటి సమస్యలు ఉన్నట్లు శాసన సభ్యుని దృష్టికి తీసుకు వచ్చిన కాలని వాసులు. అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరగా పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని %మీూ% కాలని వాసులకి చెప్పడం జరిగింది.



కామారెడ్డి లోని ఎస్సార్ గార్డెన్ వెనుక గల వైద్యనాథ ముక్తి క్షేత్రంలో ఆదివారం శని సింగనాపురం బృహత్ శనైశ్చర స్థిర ప్రతిష్టా మహెూత్సవము కన్నుల పండుగ ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ గారి వైదిక మార్గ నిర్దేశంలో , దేవాలయ కమిటీ భక్త బృందం నేతృత్వంలోజరుగును. ఉదయం 9 నుండి 1:00 వరకు కార్యక్రమాలు యజ్ఞము పూర్ణాహుతి తదుపరి అన్నదానం ఉండును ఆస్తికులైన సమస్త భక్తులందరూ తప్పక పాల్గొని భగవత్ కృపకు పాత్రులు కాగలరు.



టీ బి ఎన్ ఆర్ కేస్ భవన నిర్మాణ రంగల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రన్న పిలుపుమేరకు ఈనెల 28వ తారీకు నాడు రాష్ట్ర మహాసభ సిద్దిపేట జిల్లాలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు. వినోద్ వెంకట స్వామి విచ్చేయుచున్నారు కార్మికుల సమస్యలపై మంత్రి గారితో మాట్లాడడానికి పెద్ద సంఖ్యలో కార్మికులను తరలించాలి ఈరోజు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఎల్లారెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు మర్లు సాయిబాబు అధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ మర్లు సాయిబాబు.మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికులను పట్టించుకోలేదు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక శాఖ మంత్రిని ప్రకటించమని ముఖ్యమంత్రి దృష్టి కూడా తీసుకోవడం జరిగింది. దాని ఫలితమే కార్మిక శాఖ మంత్రిని ప్రకటించడం జరిగింది మన రాష్ట్ర అధ్యక్షులు మంత్రిగారిని కలిసి సిద్దిపేటలో సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభకు నిజమైన భవన నిర్మాణ 14 రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ప్రతి కార్మికుడు ఒక సైనికుల పనిచేయాలని రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు పూర్తి గ్రామస్థాయిలోకి వెళ్లి గ్రామ కార్మికులను కలుసుకుంటూ ప్రతి.కార్మికునికి.అందజేయాలి

రాష్ట్ర.మహాసభ సిద్దిపేట జిల్లాలో పెడుతున్నాం కాబట్టి . 2009.సంవత్సరంలో. 1996 చట్టం.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది కాబట్టి చట్టం మనకు వచ్చింది సంక్షేమ పథకాలు ఎంతో కొంత ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యమే ఈరోజు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కార్మికులకు పూర్తి న్యాయం చేస్తారు అనుకుంటున్నా మనం యొక్క సభను విజయవంతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28వ తారీఖు నాడు పని బందు పెట్టుకొని మన నిజమైన.భవన కార్మిక హక్కుల ఉద్యమం కోసం తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు భవన నిర్మాణ కార్మిక సంఘం.ఎల్లారెడ్డి మండల కమిటీ ఉపాధ్యక్షులు సాయిలు. కోశాధికారి లక్ష్మణ్. ప్రచార కార్యదర్శి కరీం మాజీ చందర్ శివాజీ. సంజీవులు. మైసయ్య.కార్మికులు పాల్గొన్నారు.